తప్పులకు తావివ్వకుండా ‘ఇందిరమ్మ బీమా’ నమోదు



ఎడిట్ ఆప్షన్ లేనందున అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



శుక్రవారం 20 నవంబర్ 2026 పేజీలు : 8



ప్రకృతి సాగుతోనే రైతులకు భరోసా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19,(ప్రజా జ్యోతి) ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గి, వాతావరణ మార్పులను తట్టుకుని మెరుగైన దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం బేలా మండలం చాంద్‌పల్లి గ్రామంలో సీపీఎఫ్ సంస్థ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సూచనలు, సలహాలు అందజేశారు.



13

ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం మౌలిక వసతులు కల్పించాలి



ధాన్యం సేకరణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



12

యు-డైస్ వివరాల నమోదులో కచ్చితత్వం పాటించాలి: కలెక్టర్ కె.హరిత

20

కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధే ఐఎన్టీయూసీ ప్రధాన లక్ష్యం

ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ఆర్కే-7 గనిపై గేట్ మీటింగ్

మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమమే ఐఎన్టీయూసీ ప్రధాన లక్ష్యమని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-7 గనిపై ఐఎన్టీయూసీ పిట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశానికి శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ల్యాగల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరుపుతున్నట్లు జనక్ ప్రసాద్ తెలిపారు. ఐఎన్టీయూసీ కేంద్ర నాయకత్వంతో కలిసి మంత్రులను కలుస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. గతంలో మణుగూరు డీప్ మైన్, తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి దక్కేలా కృషి చేశామని, రాబోయే వేలంలో కోయగూడెం బ్లాక్-3, శ్రవణ్‌పల్లి బొగ్గు గనులు కూడా సంస్థకు కేటాయించేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. కార్మికుల హక్కులతో పాటు అధికారుల సమస్యల పరిష్కారానికి కూడా ఐఎన్టీయూసీ ప్రాధాన్యత ఇస్తోందని, పెండింగ్‌లో ఉన్న అధికారుల పీఆర్‌పీ సాధనలో కృషి చేసిందని పేర్కొన్నారు. త్వరలో సొంతింటి పథకం, అలవెన్సులపై ఆదాయపు పన్ను సమస్య, మారుపేర్ల సమస్య, డిస్మిస్ కార్మికుల వన్‌టైమ్ సెటిల్‌మెంట్ తదితర సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గేట్ మీటింగ్ అనంతరం ఆర్కే-7 గనిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులు జనక్ ప్రసాద్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. అధిక పని భారంతో ఇబ్బందులు పడుతున్నామని, కనీస మౌలిక వసతులు కూడా కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం





చేశారు. విషపూరిత పాములు సంచరించే ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సి వస్తోందని, ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పాత షెడ్లలో షెల్టర్ ఏర్పాటు చేయడంతో పాటు, పొదల మధ్య ఉన్న శిథిలమైన మరుగుదొడ్లను ఉపయోగించుకోవాల్సి వస్తోందన్నారు. తమ శారీరక సామర్థ్యానికి మించి బరువైన ఇటుకలను టబ్బుల్లో లోడ్ చేయాలని, టబ్బుల్లోకి దిగి మలమును శుభ్రం చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. విధులు నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటామని, దూర ప్రాంతాలకు బదిలీ చేస్తామని బెదిరిస్తున్నారని తమ గోడు వెళ్లబోసుకున్నారు. మహిళా ఉద్యోగినుల సమస్యలపై జనక్ ప్రసాద్ వెంటనే స్పందించి గని మేనేజర్ తిరుపతితో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడారు. మహిళా కార్మికులపై పని భారం తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాదకరమైన పని ప్రదేశాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సురక్షితమైన షెల్టర్లు, మరుగుదొడ్లు, ఇతర కనీస మౌలిక వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. దీనిపై స్పందించిన గని మేనేజర్ తిరుపతి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహిళా ఉద్యోగినులకు అవసరమైన రక్షణ, మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఒకటి రెండు రోజుల్లో వారి సమస్యలను పరిష్కరిస్తామని జనక్ ప్రసాద్, యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ కాంపల్లి సమ్మయ్య, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు కలవేని శ్యామ్, కేంద్ర ఉపాధ్యక్షులు పేరం రమేష్, శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్లు శీలం చిన్నయ్య, చాట్ల అశోక్, జనరల్ సెక్రటరీ జీవన్ జోయల్, ఏరియా సెక్రటరీ అశోక్, కార్యదర్శులు జి. మహేష్, సతీష్, గని ఫిట్ కార్యదర్శి రౌతు సత్యనారాయణ, వివిధ విభాగాల ఇన్‌చార్జిలు, పిట్ కమిటీ నాయకులు, మహిళా విభాగం ఇన్‌చార్జి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ జాతీయ మహాసభలు

43వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు

మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ జాతీయ మహాసభలని , ఈ నెల 22 నుంచి 26 వరకు బెంగళూరులో నిర్వహించనున్న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 43వ జాతీయ మహాసభలను కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు పిలుపునిచ్చారు. మంచిర్యాల సీపీఐ కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మేకల దాసు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. కార్మికులు దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి హక్కులకు భంగం కలిగిస్తోందని ఆరోపించారు. రామరాజ్యం గురించి మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం లక్షలాది మంది కార్మికులకు కనీస వేతనాలు సైతం అందించకపోవడం ఏ విధమైన రామరాజ్యమని ప్రశ్నించారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు, వైద్య కాంట్రాక్టు కార్మికులు, మిషన్ భగీరథ ఉద్యోగులు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల అమలు, కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత, పథక కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు తదితర అంశాలపై జాతీయ మహాసభల్లో చర్చించి భవిష్యత్తు ఉద్యమ



కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కార్మికుల ఐక్యతను చాటుతూ 43వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు, కొమురయ్య, ఆర్. వెంకన్న, అరుణ, కాంతకృష్ణ, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

శాంతిఖని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

టీఎన్‌టీయూసీలో భారీగా చేరిన కార్మికులు

నూతన ఫిట్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియాలోని శాంతిఖని లాంగ్‌వాల్ ప్రాజెక్టులో టీఎన్‌టీయూసీ (ఎస్‌సీఎల్‌యూ) ఆధ్వర్యంలో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ ప్రసంగించారు. అనంతరం పలువురు కార్మికులు భారీ సంఖ్యలో టీఎన్‌టీయూసీలో చేరగా, వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఎస్‌సీఎల్‌యూ) జనరల్ సెక్రటరీ మణిరాంసింగ్ సమక్షంలో కార్మికుల ఆమోదంతో శాంతిఖని లాంగ్‌వాల్ ప్రాజెక్టు నూతన ఫిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిట్ కార్యదర్శిగా గడమల్ల శంకర్, సహ కార్యదర్శులుగా హరీష్, పి. శ్రావణ్, జనరల్ షిఫ్ట్ కార్యదర్శులుగా హరిబాబు, పి. నరేష్, ఏ రిలే షిఫ్ట్ ఇన్‌చార్జిగా ఉట్నూరు శ్రీనివాస్, బి రిలే ఇన్‌చార్జిగా మిట్టపల్లి సదానందం, సి రిలే ఇన్‌చార్జిగా పి. నాగేష్ ఎన్నికయ్యారు. నాయకులు



మాట్లాడుతూ, శాంతిఖని గనిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకుండా సింగరేణి యాజమాన్యమే కొనసాగించాలని డిమాండ్ చేశారు. భూగర్భ గనుల్లో ఎస్‌డీఎల్‌లను ప్రవేశపెట్టి బొగ్గు ఉత్పత్తిని పెంచాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కరోనా సమయంలో విధులకు గైర్హాజరయ్యారనే కారణంతో డిస్మిస్ అయిన కార్మికులను ఎలాంటి షరతులు విధించకుండా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గనిలో పనిముట్ల కొరత లేకుండా చూడటంతో పాటు కార్మికులకు బూట్లు,



యూనిఫాం, హెల్మెట్లు అందించాలని, గనిలో సరిపడా గాలి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గని మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఎల్‌యూ జనరల్ సెక్రటరీ టి. మణిరాంసింగ్, ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు ఓ. జీవరత్నం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొల్లు మల్లయ్య, బెల్లంపల్లి ఏరియా ఆర్గనైజర్ పుల్లూరి పోశం, పట్టణ ఉపాధ్యక్షులు గజ్జె దుర్గయ్య, ఎండీ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్ల మంజూరులో రాజకీయ వివక్షపై ఫిర్యాదు

అర్హులందరికీ న్యాయం చేయాలి

కలెక్టర్‌కు ఎమ్మెల్సీ మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి లేఖ



మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేయూత పింఛన్ల మంజూరు విషయంలో రాజకీయ వివక్ష చోటుచేసుకుంటోందని ఆరోపణలు వెల్లువెత్తాయని, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉన్నవారికే పింఛన్లు మంజూరు చేస్తూ, ఇతర పార్టీలకు చెందిన అర్హులైన దరఖాస్తుదారులను విస్మరిస్తున్నారని ఎంఐఎం మంచిర్యాల జనరల్ సెక్రటరీ సయ్యద్ ఇబ్నీ అఫాన్ ఆరోపించారు. ఈ విషయంపై హైదరాబాద్‌లోని దారుస్సలాంలో ఎమ్మెల్సీ మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండిని కలిసి మంచిర్యాల ప్రాంతంలో చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా చేయూత పింఛన్లు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అమలు కావాలని, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన పేద కుటుంబాలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలని సయ్యద్ ఇబ్నీ అఫాన్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని కోరారు.

మృతి చెందిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి అండగా సంక్షేమ సమితి



జన్నారం,నవంబర్19(ప్రజాజ్యోతి) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు పురంశెట్టి నాగేష్ కుటుంబానికి రోటిగుడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి అండగా నిలిచింది. సమితి అధ్యక్షుడు ఉప్పు తిరుపతి ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో బాధిత కుటుంబానికి గురువారం రూ.72,675 ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.గత అక్టోబర్ 1న జన్నారం జింకల పార్కు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగేష్ మృతి చెందాడు. గల్ఫ్‌లో పనిచేసి తిరిగి వచ్చిన నాగేష్ స్వగ్రామంలో మేస్త్రి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో భార్యాపిల్లలు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారు.పురం శెట్టి నాగేష్ గల్ఫ్ సమితి సభ్యుడు కావడంతో నిబంధనల ప్రకారం మరణించిన మరుసటి రోజే రూ.10 వేలు అందజేశారు. అనంతరం పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సభ్యుల నుంచి విరాళాలు సేకరించి మొత్తం రూ.72,675ను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సమితి మాజీ అధ్యక్షుడు ఉప్పు సురేష్ మాట్లాడుతూ గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబాలకు మాదిరిగానే గల్ఫ్ రిటర్న్ కార్మికులు స్వగ్రామాల్లో మరణించినా వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పు సురేష్, ఉప్పు రాజారెడ్డి, ఓడ్డెటి రమేష్, ఉప్పు రామన్న, సేపూరి సత్తిష్, కుంట భూమేష్, పులిశెట్టి భూమరెడ్డి, పులిశెట్టి భగత్, కుంట రమేష్, పురంశెట్టి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ కార్యాలయంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

దేశాభివృద్ధికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం

ఆసిఫాబాద్, నవంబర్ 19 ప్రజా జ్యోతి భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలను జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవానికి ప్రోత్సాహం, పేదల సంక్షేమం, మహిళా సాధికారతతో పాటు దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె చూపిన ధైర్యం, పట్టుదల, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆమె ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపర్తి మురళి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కట్కర్ భీంరావు, మైనారిటీ జిల్లా జనరల్ సెక్రటరీ ఎస్.కె. కలీమ్, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ జాడి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సిడం తిరుపతి, వాంకిడి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, హరికృష్ణ, ఆనంద్ రావు, కనక నాగోరావు,





బట్టుపల్లి ప్రవీణ్, షేక్ అజ్ముద్దీన్, ఎస్.కె. కాజా మొయినుద్దీన్, చెన్నవేణి రాజేష్, ఎస్.కె. అస్పాక్, గుండి జాడి తిరుపతి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

జన్నారం,నవంబర్19(ప్రజాజ్యోతి) ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందు నాయక్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఇందిరా గాంధీ జయంతి వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను మరువలేనివని, దేశాభివృద్ధికి ఆమె తీసుకున్న దృఢమైన నిర్ణయాలు, ధైర్యసహసాలతో భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు దుర్గం లక్ష్మీ నారాయణ, ఫసి ఉల్లా, పార్టీ



ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, జిల్లా నాయకులు ముజాఫర్ అలీఖాన్, గుర్రం మోహన్ రెడ్డి,పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు సోహెల్ షా, ఇందయ్య,కరుణాకర్,శాఖీర్,దాసరి గణేష్ తదితరులు పాల్గొన్నారు

బీసీ బిల్లులు ఆమోదం పొందాలంటే ఉద్యమాన్ని మండల స్థాయికి విస్తరించాలి : కోడూరి చంద్రయ్య



జన్నారం,నవంబర్19(ప్రజాజ్యోతి) పార్లమెంటులో బీసీ బిల్లులు ఆమోదం పొందాలంటే బీసీ ఉద్యమాన్ని మండల స్థాయి వరకు విస్తరింప చేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు కోడూరి చంద్రయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచినా బీసీ కులాలకు రాజకీయ, ఆర్థిక, సాంఘిక రంగాల్లో తగిన అవకాశాలు, రిజర్వేషన్లు దక్కలేదని ఆయన అన్నారు. గతంలో కాంగ్రెస్, ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు.జనగణనలో కులగణన చేపట్టాలని ఎంత ఒత్తిడి చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, జనవరి నుంచి జరగనున్న జనగణనలో కులగణన చేపట్టకపోతే మరో 10 ఏళ్లు అవకాశం ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు.డిసెంబర్‌లో జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో దేశంలోని 40 కోట్ల మంది బీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ రెండు అంశాలపై ప్రతి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాల వద్ద వినతిపత్రాలు అందజేసి, పత్రికల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాలని బీసీ నాయకులను కోరారు. రానున్న 20 రోజులు ఉద్యమంలో విస్తృతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అటవీ శాఖలో 43 మంది ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం స్వీకరణ

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం

టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి



మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అటవీ శాఖలో పనిచేస్తున్న 43 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో సంఘం ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని మిగిలిన అన్ని యూనిట్లలోనూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా మొదటి స్థానంలో నిలవడంతో పాటు, ఉద్యోగ సంఘాల కార్యకలాపాల్లో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షుడు ప్రకాష్‌తో పాటు అటవీ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతోనే విజ్ఞాన వికాసం

విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

ప్రిన్సిపల్ డాక్టర్ పత్తి సునీత



మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పత్తి సునీత అధ్యక్షత వహించి మాట్లాడుతూ, గ్రంథాలయం విద్యార్థుల విద్యాభివృద్ధికి, విజ్ఞాన సముపార్జనకు, వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. పుస్తక పఠనం ద్వారా ఆలోచనా శక్తి, సృజనాత్మకత, విశ్లేషణ సామర్థ్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వివిధ రంగాలకు చెందిన పుస్తకాలను చదివి సమాజంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతిరోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని కోరారు. గ్రంథాలయాధికారి డాక్టర్ ఎన్. పద్మరాణి మాట్లాడుతూ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం, గ్రంథాలయాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేయడమేనని వివరించారు. కళాశాల గ్రంథాలయంలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న పుస్తకాలు, పత్రికలు, ఇతర విజ్ఞాన సంబంధిత వనరులు, సౌకర్యాలను వివరించారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని క్రమం తప్పకుండా సందర్శించి వివిధ అంశాలపై పుస్తకాలు చదవడం ద్వారా తమ జ్ఞాన పరిధిని విస్తరించుకోవాలని సూచించారు. గ్రంథాలయం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని, పుస్తక పఠనం జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వహీదా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగరేణి వ్యాప్తంగా రెండో రోజూ కూడా ఉధృతంగా కొనసాగిన ఏఐటీయూసీ రిలే నిరాహార దీక్షలు

కార్మికుల సహనాన్ని పరీక్షిస్తే సింగరేణి వ్యాప్తంగా సమరభేరి మోగిస్తాం 24 డిమాండ్లపై సర్కులర్లు జారీ చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్

మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కులు, సంక్షేమం, ఉపాధి భద్రత పట్ల ప్రభుత్వం, యాజమాన్యం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట కూడా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజు గురువారం కూడా ఉధృతంగా కొనసాగాయి. వివిధ గనులు, విభాగాలకు చెందిన వందలాది మంది కార్మికులు దీక్షల్లో పాల్గొని తమ ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఆర్ఎల్సీ వేదికగా అంగీకరించిన 24 డిమాండ్లపై ఇప్పటివరకు అధికారిక సర్కులర్లు జారీ చేయకపోవడం కార్మికులను మోసం చేయడమేనని మండిపడ్డారు. సుమారు రూ.60 వేల కోట్ల పెండింగ్ బకాయిల చెల్లింపులో జాప్యం, 210 మంది డిపెండెంట్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందించకపోవడం, మెడికల్ బోర్డుల నిలిపివేతతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎల్సీ వద్ద అంగీకరించిన 24 డిమాండ్లకు వెంటనే సర్కులర్లు జారీ చేయాలని, పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని, 210 మంది డిపెండెంట్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం, రామగుండం ప్రాంతాల్లో నిర్వహించే మెడికల్ బోర్డులకు హాజరైన కార్మికులందరికీ న్యాయం జరిగేలా అన్‌ఫిట్ ప్రక్రియ చేపట్టాలని కోరారు. అలాగే పెరిక్స్‌పై పన్ను సమస్యను పరిష్కరించాలని, సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని, మైనింగ్ స్టాఫ్ ప్రమోషన్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. సేఫ్టీ షూస్, డ్రిల్ రాడ్లు, డ్రిల్ బిట్లు, ఓపెన్‌కాస్ట్ యంత్రాలకు అవసరమైన స్పేర్ పార్ట్స్ కొనుగోలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తి, సంస్థ లాభాలపై చూపుతున్న శ్రద్ధను కార్మికుల ప్రాణరక్షణ, భద్రత, సంక్షేమంపై కూడా చూపాలని, సింగరేణి స్వయం ప్రతిపత్తిని కాపాడుతూ రాజకీయ జోక్యాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు.రెండు రోజులుగా కార్మికులు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమని నాయకులు విమర్శించారు. ఇకపై హామీల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి గడువుతో కూడిన కార్యాచరణ ప్రకటించకపోతే జెన్‌కో, ట్రాన్స్‌కోకు బొగ్గు సరఫరా నిలిచిపోయే స్థాయిలో భారీ ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. శ్రీరాంపూర్‌తో పాటు అన్ని ఏరియాల్లో ప్రారంభమైన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, యాజమాన్యంపై ఉద్యమ ఒత్తిడి పెంచుతామని స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఒప్పందాలు అమలయ్యే వరకు ఏఐటీయూసీ పోరాటం ఆగదని వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్ తేల్చిచెప్పారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్ రావు, జీఎం చర్చల ప్రతినిధి అక్కపాక సంపత్, జిల్లా కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, అధికార ప్రతినిధి రాజ్ కుమార్, ఫిట్ కార్యదర్శులు మారేపల్లి సారయ్య, గుడిగంటి నర్సింగరావు, ఆకుల లక్ష్మణ్, సదానందం, జిల్లాల రవి, సహాయ కార్యదర్శులు అంబాల రవి, సాయిరాజ్, సందీప్, కారుకూరి నగేష్, ఉపాధ్యక్షుడు తవటం మల్లేష్, నాయకులు గజ్జి రమేష్, పవన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



జేబీసీసీఐ ఏర్పాటు వెంటనే చేపట్టాలి

ఆల్ ఇండియా మైన్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ సుజిత్ కోల్ ఇండియా యాజమాన్యానికి లేఖ

మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): బొగ్గు కార్మికుల వేతనాలు, ఇతర కీలక సమస్యలపై నిర్ణయాలు తీసుకునే జేబీసీసీఐ కమిటీ ఏర్పాటులో కోల్ ఇండియా యాజమాన్యం అనవసర జాప్యం చేస్తోందని ఆల్ ఇండియా మైన్ వర్కర్స్ యూనియన్ (బీఎంఎస్) జనరల్ సెక్రటరీ సుజిత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు . వెంటనే కమిటీ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించి, ఎలాంటి జాప్యం లేకుండా జేబీసీసీఐ–ని ఏర్పాటు చేయాలని కోల్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్‌ను కోరారు .ఈ మేరకు యూనియన్ జనరల్ సెక్రటరీ సుజిత్ కోల్ ఇండియా యాజమాన్యానికి లేఖ రాశారు. లక్షలాది మంది బొగ్గు కార్మికుల వేతనాలు, ఇతర ముఖ్యమైన అంశాలపై నిర్ణయాలు తీసుకునే అత్యున్నత ద్వైపాక్షిక కమిటీ ఏర్పాటును ఇంకా పెండింగ్‌లో ఉంచడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి నిర్దిష్ట చర్యలు తీసుకోలేదని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఇంధన అవసరాల కోసం బొగ్గు కార్మికులు అంకితభావంతో పనిచేస్తున్నప్పటికీ, వారి ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశాలపై యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. జేబీసీసీఐ ఏర్పాటు యాజమాన్యం ఇష్టాయిష్టాలపై ఆధారపడిన విషయం కాదని, ఇది కార్మికుల చట్టబద్ధమైన, పారిశ్రామిక ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశమని స్పష్టం చేశారు. కార్మికుల సహనాన్ని పరీక్షించడం, వారి న్యాయమైన సమస్యలను నిరవధికంగా వాయిదా వేయడం ఆరోగ్యకరమైన పారిశ్రామిక సంబంధాలకు మంచిది కాదని హెచ్చరించారు. యాజమాన్యం సకాలంలో సానుకూల నిర్ణయం తీసుకోకపోతే బొగ్గు కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యబద్ధంగా, సంస్థాగత స్థాయిలో తదుపరి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత కోల్ ఇండియా యాజమాన్యమే వహించాల్సి ఉంటుందన్నారు. మరింత ఆలస్యం కార్మికుల ప్రయోజనాలకు ఆమోదయోగ్యం కాదని, వెంటనే జేబీసీసీఐ ఏర్పాటు చేయాలని లేఖ ద్వారా డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతులను కోల్ ఇండియా డైరెక్టర్‌తో పాటు బొగ్గు పరిశ్రమ హెచ్ఎంఎస్ ఇన్‌చార్జి కె. లక్ష్మా రెడ్డి, బీఎంఎస్ బొగ్గు పరిశ్రమ సహ ఇన్‌చార్జి సుధీర్ ఘుర్దేలకు పంపించారు.



ఈడిఐఐ ఆధ్వర్యంలో రేండ్లగూడలో జ్యూట్ బ్యాగ్స్ తయారీ శిక్షణ ప్రారంభం

జన్నారం,నవంబర్19(ప్రజాజ్యోతి) మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం ఉపాధి ద్వారా స్వావలంబన సాధించేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఈడిఐఐ) ఆధ్వర్యంలో గురువారం రేండ్లగూడ గ్రామంలో జూట్ బ్యాగ్స్ తయారీ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈడీఐఐ ప్రాజెక్ట్ ఆఫీసర్ బుక్యా దేవేందర్ నాయక్ మాట్లాడుతూ: జూట్ బ్యాగ్స్ తయారీలో మహిళలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించడంతో పాటు, వారు స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన మార్గదర్శకత్వం, వ్యాపార అభివృద్ధి, మార్కెట్ అనుసంధానం వంటి అంశాల్లో సహకారం అందించడంపై ఈ కార్యక్రమం దృష్టి సారిస్తుందని తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని మహిళలు తమ సొంత వ్యాపారాలను అభివృద్ధి



చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం లలిత, గ్రామ సర్పంచ్ అల్లం పద్మ, ప్యాక్స్ చైర్మన్ అల్లం రవి, పంచాయతీ కార్యదర్శి లకావత్ శ్రీనివాస్ నాయుడు, ఐకేపీ సీసీ నాగలక్ష్మి జూట్ బ్యాగ్స్ శిక్షణ రిసోర్స్ పర్సన్ కవిత పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ పత్రాల పంపిణీ

జన్నారం,నవంబర్19(ప్రజాజ్యోతి)ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఆయా గ్రామాల సర్పంచులు నూతన పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. పొనకల్ గ్రామంలో సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,ఉప సర్పంచ్ అప్పాల జలపతి, జన్నారంలో సర్పంచ్ అజ్మీర కళావతి నందు నాయక్, దేవునిగూడెంలో సర్పంచ్ రామటెంకి రాజేష్, కలమడుగులో సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్,ఉప సర్పంచ్ గంగన్న లు అర్హులైన లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ రాష్ట్రం, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



పటేల్ ఆధ్వర్యంలో ఖానాపూర్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం శ్రీకారం చుట్టిన ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

జిల్లా స్థాయి పోటీల్లో షిఫా నాజ్‌కు నాలుగో ర్యాంకు

విద్యార్థినిని సన్మానించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్

ఆసిఫాబాద్, నవంబర్ 19 ప్రజా జ్యోతి విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకుని పట్టుదలతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ వ్యాసరచన, క్విజ్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని షిఫా నాజ్ నాలుగో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఆమెను మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, కౌన్సిలర్ సాలం బిన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి నాలుగో ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని సూచించారు. షిఫా నాజ్ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



ఆమెను తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిశంకర్, ఉపాధ్యాయులు అఫ్రోఫ్, తన్వీర్, ప్రకాష్, జవేరియా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అహమ్మద్ బిన్ అబ్దుల్లా, నాయకులు సయ్యద్ నిసార్, అమర్ బిన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



జన్నారం,నవంబర్19(ప్రజాజ్యోతి)జన్నారం మండల కేంద్రంలో అనూష సిల్క్ ఆధ్వర్యంలో సిరికొండ లక్ష్మీ నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గురువారం ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యాంనాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. కుట్టు మిషన్ శిక్షణ మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు స్వావలంబన సాధించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

తెలంగాణ రక్షణ సేనలోకి పలువురు మహిళా నాయకులు చేరిక

రెబ్బెన మండలంలో గ్రామగ్రామాన పార్టీ ప్రచారం

కవితమ్మ పార్టీకి ప్రజాదరణ పెంచేలా విస్తృత ప్రచారం



ఆసిఫాబాద్, నవంబర్ 19 ప్రజా జ్యోతి తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలో పలువురు మహిళా నాయకులు చేరారు. జిల్లా అధ్యక్షుడు కిర్మీళ్ల వినోద్ చారి ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కాగజ్‌నగర్‌కు చెందిన దుర్గం రేవతి, కెరమెరికి చెందిన రాంటెంకి అక్షరతో పాటు పలువురు మహిళా నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

రెబ్బెన మండలంలో ప్రచారం

కల్వకుంట్ల కవితమ్మ స్థాపించిన తెలంగాణ రక్షణ సేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో రెబ్బెన మండలంలో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. రాజారాం, చిలుకమారిగూడతో పాటు పలు గ్రామాల్లో పర్యటించి పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించారు. పార్టీకి ప్రజాదరణ పెంచేందుకు నాయకులు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కావేటి అనోహర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఉప్పరి నగేష్, ఆదివాసీ జిల్లా అధ్యక్షుడు కొట్నాక కిషన్, టైగర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందోర ధర్ము, గిరిజన సంఘం నాయకులు వినోద్, తిరుపతి, మహిళా సంఘం నాయకులు రాంటెంకి అక్షర, దుర్గం రేవతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం

ఏరియా సిఎచ్ పి లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో అలై బలై కార్యక్రమం



మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సిఎచ్ పి) కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ నేతృత్వంలో అలై బలై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎచ్ పి కార్మికులు తమ సమస్యలను యూనియన్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఆరో ప్లాంట్‌లో సరైన నీటి శుద్ధి వ్యవస్థ లేకపోవడంతో కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నప్పటికీ పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వ్యాగన్ లోడింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు ఎనిమిది గంటల విధి సమయానికి అదనంగా మరో గంట పనిచేయాల్సి వస్తోందని, ఒక షిఫ్ట్‌కు మరో షిఫ్ట్‌కు మధ్య అదనంగా పని చేయిస్తున్నప్పటికీ ఆ గంటకు ఓవర్‌టైమ్ చెల్లించడం లేదని నాయకులకు వివరించారు. దీనిపై యాజమాన్యం తక్షణమే స్పందించి అదనపు పనికి ఓటీ చెల్లించాలని కోరారు. గుర్తింపు కార్మిక సంఘానికి చెందిన ఓ నాయకుడు యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికులపై విజిలెన్స్‌కు ఫిర్యాదులు చేస్తూ వారిని భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై గుర్తింపు సంఘం అగ్ర నాయకత్వం సమగ్ర విచారణ జరిపి సంబంధిత నాయకుడిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు వివరించిన సమస్యలన్నింటినీ యూనియన్ నాయకులు సిఎచ్ పి డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రలింగం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు నీలం సదయ్య, బ్రాంచ్ కార్యదర్శులు బుస రమేష్, రామిడి మహేందర్ రెడ్డి, నాయకులు కొలిపాక సమ్మయ్య, సిఎచ్ పి అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి లక్ష్మణ్, ఎస్ఆర్‌పీ ఓసీపీ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి జంగం రమేష్, సిఎచ్ పి నాయకులు క్లర్కులు శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, గండి సమ్మయ్య, రాజేందర్, నరేష్, రాజకుమార్, రాజిరెడ్డి, మహిళా నాయకురాలు సుమలతతో పాటు పలువురు సిఎచ్ పి ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం..

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ కోర్సులు ప్రారంభం

గత ఏడాది శిక్షణ పూర్తి చేసుకున్న 366 మంది మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ



మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతే లక్ష్యంగా సింగరేణి సంస్థ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఏటా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తూ స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రాంత మహిళల కోసం ఉచిత వృత్తి శిక్షణ కోర్సుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం నస్పూర్‌లోని సేవాభవన్ గోదావరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు మునిగంటి ఉమారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ఉమారాణితో కలిసి బ్యూటీషియన్, మగ్గం వర్క్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులను ప్రారంభించారు. అనంతరం గత ఆర్థిక సంవత్సరంలో శిక్షణ పూర్తి చేసుకున్న 366 మంది మహిళలకు ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షురాలు మునిగంటి ఉమారాణి మాట్లాడుతూ, మహిళలకు అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత శిక్షణ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ పూర్తిచేసుకున్న అనంతరం సొంతంగా టైలరింగ్ యూనిట్లు, బొటిక్‌లు, బ్యూటీ పార్లర్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగడంతో పాటు తమ కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలవాలని ఆకాంక్షించారు. జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశంలో మరే సంస్థ చేపట్టనన్ని సంక్షేమ కార్యక్రమాలను సింగరేణి అమలు చేస్తోందని, మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మహిళలకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో సింగరేణి సేవా సమితిని ఏర్పాటు చేసి ఏటా ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర 21 రకాల వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ అందించి, సర్టిఫికెట్లు జారీ చేయడం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ సొంత కాళ్లపై నిలబడేలా సంస్థ తోడ్పాటు అందిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, ఇన్‌చార్జి డీజీఎం (పర్సనల్) క్రాంతి కుమార్, సేవా సమితి కార్యదర్శి కొట్టె జ్యోతి, సేవా సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



పదవీ విరమణ చేయనున్న కార్పొరేట్ క్వాలిటీ జీఎం రవికుమార్‌కు ఘన సన్మానం

మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కాలరీస్ సంస్థ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (కార్పొరేట్) జనరల్ మేనేజర్ ఏ. రవికుమార్‌ను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియా పర్యటనకు విచ్చేసిన రవికుమార్ మర్యాదపూర్వకంగా జీఎం మునిగంటి శ్రీనివాస్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న రవికుమార్‌కు శేష జీవితం కుటుంబ సభ్యులు, పిల్లాపాపల మధ్య ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని మునిగంటి శ్రీనివాస్ ఆకాంక్షించారు. సింగరేణిలో సుదీర్ఘకాలం పాటు సేవలందిస్తూ సంస్థ అభ్యున్నతికి రవికుమార్ చేసిన కృషిని కొనియాడారు. ముఖ్యంగా బొగ్గు నాణ్యత ప్రమాణాల పెంపునకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు.ఈ సందర్భంగా శ్రీరాంపూర్ క్వాలిటీ విభాగం అధికారులు, ఉద్యోగులు బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రరావు సమక్షంలో రవికుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రరావు, ఎస్ఓటూ జీఎం బి.



కృష్ణప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) శ్రీధర్, ఇన్‌చార్జి ఏరియా ఇంజనీర్ రామకృష్ణ, ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ఎస్ఆర్‌పీ ఓసీపీ పీఓ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ఆర్‌పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, ఇన్‌చార్జి డీజీఎం (పర్సనల్) క్రాంతికుమార్, డీవైసీఎంఓ రమేష్‌బాబు, డీజీఎం (వర్క్‌షాప్) కృష్ణారెడ్డి, డీజీఎం (స్టోర్స్) మల్లయ్య, సివిల్ హెచ్ఓడీ రవికుమార్, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, ఏరియా క్వాలిటీ ఇన్‌చార్జి శ్రీధర్‌రావు, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా టపాసుల గోడౌన్ ఏర్పాటు



యజమాని పై చర్యలు తీ సుకోవాలి

బినామీ లైసెన్సు లతో మరి కొన్ని దుకాణాలు

ఆదారాలు లేకుండా డిఎఫ్ ఓ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

రాజరాజేశ్వర టపాసుల దుకాణం యజమాని శ్రీనివాస్

ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) బోరజ్ మండలం తరోడా గ్రామపంచాయతీ పరిధిలోని పొజీపూర్‌లో సరైన పత్రాలు, అనుమతులు లేకుండా లక్ష్మీ టపాసుల గోదాను నిర్వహిస్తున్న అరుణ్ రెడ్డి పై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని రాజ రాజేశ్వర టపాసుల దుకాణం యజమాని శ్రీనివాస్ సంబంధిత అధికారులను కోరారు. గతంలోనే సరైన పత్రాలు లేవన్న కారణంతో అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి గోదాను సీజ్ చేసి నప్పటికీ, దీపావళి సమయంలో మళ్లీ తెరిచి టపా సులు విక్రయించారని ఆరో పించారు.గురువారం స్తానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ చందా గ్రామ శివారులోని బాలాజీ గార్డెన్ సమీపంలో రాజరాజేశ్వర టపాసుల దుకాణాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు, అవసరమైన పత్రాలు పొందిన తర్వాతే నిర్వహి స్తున్నట్లు తెలిపారు. విని యోగదారులకు సరసమైన ధరలకు టపాసులు విక్రయి స్తున్నామని పేర్కొన్నారు.అయితే తమ వ్యాపారం ఎదుగుదలలను ఓర్వలేక అరుణ్‌రెడ్డి అనే వ్యక్తి అగ్ని మాపక శాఖ అధికారులకు డబ్బులు ఇచ్చి అనుమతు లు పొందినట్లు తమ పై, జిల్లా అగ్ని మాపక అధికారి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తాము ఎవ రికీ ఎలాంటి డబ్బులు చె ల్లించకుండా నిబంధనల ప్ర కారమే అనుమతులు పొం దామని స్పష్టం చేశారు. అ గ్నిమాపక శాఖ అధికారుల పై, తమ దుకాణంపై నిరా ధార ఆరోపణలు చేయడా న్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అరుణ్ రెడ్డి గతంలో పొజీపూర్ లోని లక్ష్మీ టపాసుల గోదాంలో సరైన పత్రాలు లేవని గుర్తిం చిన అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి దానిని సీజ్ చేసిన ట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. అయినప్పటికీ దీపావళి పండుగ సమయంలో గోదాను తెరిచి టపాసుల విక్రయాలు చేపట్టినట్లు ఆరోపించారు. నిబంధనల ప్రకారం వ్యాపారం నిర్వహిస్తున్న తమపై ఆరోపణలు చేయ డం తగదని, సంబంధిత అధికారులు అక్రమ గోదాం వ్యవహారం పై దృష్టి సారిం చాలని కోరారు. గోదాం ని ర్వహణకు అవసరమైన అ నుమతులు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించి, ని బంధనల ఉల్లంఘన జరి గినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పలువురు టపాసుల వ్యాపారులు గంగాధర్, రవి, రాజేందర్, శ్రీధర్, మహేందర్ తదిత రులు పాల్గొన్నారు.

కొలాం క్రాంతివీర్ స్మారక స్థలానికి రక్షణ చర్యలు

భూమి పూజ చేసిన అంకుషాపూర్ సర్పంచ్ టేకం గంగారాం



ఆసిఫాబాద్, నవంబర్ 19 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మండలం అంకుషాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రవిచంద్రనగర్‌లో కొలాం క్రాంతివీర్ కీ.శే. కుంరం సూరు స్మారక స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు గురువారం భూమి పూజ నిర్వహించారు. అంకుషాపూర్ సర్పంచ్ టేకం గంగారాం భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్రత్యేక చొరవతో ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో స్మారక స్థలానికి రక్షణ కల్పించడంతో పాటు కొలాం క్రాంతివీర్ కుంరం సూరు స్మృతిని గౌరవించుకునేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీవీటీజీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భీంరావ్, కొలాం సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిదం అన్నిగ, మండల అధ్యక్షుడు ఆత్రం భీము, ఉపాధ్యక్షుడు టేకం జైతు, మడావి దేవ్‌రావు, సిదం కొండు, రిటైర్డ్ ఏఎస్ఐ కుర్సెంగ అంబారావ్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద,అరిష్టాలను రూపుమాపేది హనుమంతుడే

వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మవెల్లడి

ఘనంగా సంకటమోచన పంచముఖ హనుమాన్ 12వ మాసోత్సవం



ఖానాపూర్ నవంబర్ 19(ప్రజా జ్యోతి) సర్వ అరిష్టా లు పారదోలి ఆపదలో ఆదుకునేది హనుమంతు డనని వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని పంచముఖ హనుమాన్ జంక్షన్ చౌరస్తాలో గల సంకట మోచన పంచముఖ హనుమాన్ 12వ మాసోత్సవం ఘనంగా జరిగింది ఆలయంలో ప్రతిష్ట సమయములో సంవత్సరం వరకు ప్రతి నెల మాసోత్సవం అనే మహ సంకల్పము చే నెడు చివరి మాసోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది భక్తుల మధ్య ప్రత్యేక హోదా తుల తో నిర్వహించారు ఉదయం 9:00 గం “లకు గణపతి పూజ 9:30 గం “లకు పంచామృత అభిషేకం అనంత రం విశేష అష్టోత్తర శతనామ అర్చనా కార్యక్రమం హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం హారతి ,10:00గం” లకు ఆంజనేయ స్వామి విశేష మూల మంత్ర హోమము క్షేత్రపాలక బలి పూర్ణాహుతి నిర్వహించి తరువాత 11 గం” : 30ని “ లకు నైవేద్యం, హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలు సందీప్ శర్మ అందించారు మధ్యాహ్నం 12లకు మహా అన్న దానం ఏర్పాటు చేశారు హోమ కార్యక్రమంలో అల్లాడి రమ వెంకటేశ్వర్లు ఎడ్ల లక్ష్మీ రాజేశ్వర్ మంత్రరాజ్యం అన్నపూర్ణ దేవేందర్ దంపతులతో పాటు పలువురు కూర్చున్నారు ఈ కార్యక్రమంలొ నిర్వాహకులు అల్లాడి వెంకటేశ్వర్లు తోట హనుమంతు తుమ్మనపల్లి లక్ష్మణ్ జోగు రాజేశ్వర్ భవాని రాజేశ్వర్ బాలసంకుల రాజేందర్ కొత్త పల్లి సురేష్ కుమార్ కొండాడి గంగారావు సీనియర్ పాత్రికేయులు రాచమల్ల రాజశేఖర్ గాండ్ల రాజశేఖర్ పుప్పాల శేఖర్ సాక్షి లక్ష్మణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు కల్పించాలి

బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు

మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కోరారు .బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ పీ. చంద్రయ్య కు గురువారం వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు ఇంచార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, మోడల్ స్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న వేలాది మంది విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా నాణ్యతలేని ఆహారం, అపరిశుభ్రమైన వంటశాలలు, సరైన తాగునీటి సౌకర్యాలు లేకపోవడం, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలనే లక్ష్యంతో వసతి గృహాల్లో ఉంటున్నారని, అలాంటి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకుండా వారి ఆరోగ్యంతో చెలగాటమాడటం ఎంతమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. కొన్ని వసతి గృహాల్లో పురుగులు ఉన్న అన్నం, కుళ్లిన కూరగాయలు, నాణ్యతలేని ఆహార పదార్థాలతో భోజనం తయారు చేసి విద్యార్థులకు అందిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల , పెద్దపల్లి జిల్లాలకు మంచిర్యాల నుంచి సరఫరా చేస్తున్న హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని బ్రేక్‌ఫాస్ట్ నాణ్యత లోపించడంతో విద్యార్థులు తినలేక పడేస్తున్నారు. దీనిపై మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారు స్పందించి, సంబంధిత కేంద్రాలను తనిఖీ చేసి నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ప్రభుత్వ గురుకులం, సంక్షేమ వసతి గృహంలో సంబంధిత అధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వంటశాలలు, భోజనశాలలు, ఆహార నిల్వ గదుల్లో పరిశుభ్రత పాటించేలా చూడటంతో పాటు సురక్షితమైన తాగునీరు, శుభ్రమైన వంట పాత్రలు, నాణ్యమైన వంట సరుకులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను ఫుడ్ సేఫ్టీ అధికారులతో ఎప్పటికప్పుడు తనిఖీ చేయించి, నిబంధనలు ఉల్లంఘించే కాంట్రాక్టర్లు, సంబంధిత వార్డెన్లు, అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు . అదేవిధంగా ప్రతి వసతి గృహంలో విద్యార్థులతో కూడిన ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేసి, వారికి అందిస్తున్న ఆహార నాణ్యతపై వారి అభిప్రాయాలను, ఫిర్యాదులను స్వీకరించే విధానం అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైనప్పుడు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వసతి గృహాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆహార భద్రత, పరిశుభ్రత, వసతులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మోడల్ స్కూళ్లలో చదువుకుంటున్న విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు, తిరిగి తమ



ఇళ్లకు చేరుకునేందుకు సరైన రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఎంత ముఖ్యమో, వారి ఆరోగ్యం, ఆహార భద్రత, భవిష్యత్తును కాపాడటం కూడా అంతే ముఖ్యమని ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే కేంద్రాలుగా ఉండాలి తప్ప, వారి ఆరోగ్యానికి ముప్పు కలిగించే కేంద్రాలుగా మారకూడదని అన్నారు. కాబట్టి మంచిర్యాల జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లలో సమగ్ర తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన మౌలిక సదుపాయాలు, సురక్షితమైన వాతావరణం కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఈసీ మెంబర్ ఎం డి మాతిన్ ఖాన్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్, మందమర్రి మండల అధ్యక్షులు ఎం డి రహీం బాబా నాయకులు చింతల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లాకు 'సురక్షిత జిల్లా' గుర్తింపు

హెచ్ఐవీ నియంత్రణ లక్ష్యాల సాధనలో రాష్ట్రంలోని 20 జిల్లాల్లో మంచిర్యాలకు స్థానం

జిల్లా కలెక్టర్‌కు ఘనంగా సన్మానం

మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమ లక్ష్యాలైన 95:95:95ను విజయవంతంగా సాధించి తెలంగాణ రాష్ట్రంలోని 20 సురక్షిత జిల్లాల జాబితాలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో సమ్మాన్ సమారోహ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణలో జిల్లా యంత్రాంగం అందించిన సహకారం, నాయకత్వం, అంకితభావాన్ని గుర్తిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌ను రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారుల బృందాలు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగాఅధికారులు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో వైద్య ఆరోగ్య శాఖ, దిశ బృందం, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో హెచ్ఐవీ పరీక్షలు, చికిత్స, వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ మంచిర్యాల జిల్లాను సురక్షిత జిల్లాగా కొనసాగించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ (ప్రివెన్షన్) కె. ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, హెచ్ఐవీ, ఎయిడ్స్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, దిశ సీపీఎం నీలిమ, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సీఎస్ఓ రాజేష్, డీఎండీఓ సంతోష్, సీపీఓ మొయిజ్, ఎల్‌డబ్ల్యూఎస్ డీఆర్‌పీ



భాగ్య, సూపర్‌వైజర్ ఎం. శ్రీకాంత్, ఐసీటీసీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నర్మద, టీఐ ఎన్‌జీఓ ప్రాజెక్ట్ మేనేజర్ స్నేహ, ఔటర్‌రీచ్ వర్కర్లు, మంచిర్యాల సంపూర్ణ సురక్ష కేంద్రం బృందం సభ్యులు పాల్గొన్నారు.

బాసరలో ఎల్ నినోపై నాగభూషణం విద్యార్థుల అవగాహన ర్యాలీ





బాసర నవంబర్ 19 (ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో శ్రీ నాగభూషణం విద్యాలయం ప్రధానోపాధ్యాయులు బాబురావు ఆధ్వర్యంలో గురువారం ఎల్ నినో అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని, నినాదాలు చేస్తూ బాసర ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టారు. వివేకానంద చౌరస్తా వద్ద విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఎల్ నినో అంటే ఏమిటి, వాతావరణంలో వచ్చే మార్పులు, దాని వల్ల కలిగే నీటి కొరత, పంట నష్టం, వేడి గాలులు, అకాల వర్షాల వంటి ప్రభావాల గురించి గ్రామస్తులకు వివరించారు.నీటిని పొదుపుగా వాడాలని, వృధా చేయవద్దని, చెట్లను కాపాడాలని, పంటలను రక్షించుకోవాలని కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. సేవ్ వాటర్, ప్రొటెక్ట్ అవర్ క్రాప్స్ అనే నినాదాలతో ప్రజలను చైతన్య పరిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాబురావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన ఈ అవగాహన ర్యాలీని స్థానికులు అభినందించారు.

అకొండపేట్ లొ నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి) దస్తూరాబాద్ మండలం అకొండపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, గ్రామ పంచాయతీ భవనాలు గ్రామ పరిపాలనకు కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అలాగే మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ప్రారంభించిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం గురించి వివరిస్తూ, కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్ సర్పంచ్ జాడి మాధవి ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు



బాసరలో ఘనంగా ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు

బాసర నవంబర్ 19 (ప్రజాజ్యోతి)నిర్మల్ జిల్లా బాసర: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతదేశపు ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ముమ్మాయి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.చివరగా నాయకులు ఇందిరమ్మ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో బాసర టౌన్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ దేశ్ముఖ్, మాజీ ఎంపీటీసీ ఖలీల్, సీనియర్ నాయకుడు సంజీవరావు, ఆత్మ డైరెక్టర్లు శ్రీనివాస్ పటేల్ మరియు షేక్ జలీల్, జంగం రాజేందర్, అనిల్, దేవన్న, గంగా ప్రసాద్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముమ్మాయి రమేష్ మాట్లాడుతూ, ఇందిరా గాంధీ దేశ సమైక్యత, పేదల సంక్షేమం, బ్యాంకుల జాతీయీకరణ, బంగ్లాదేశ్ విముక్తి వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో భారతదేశాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టారని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బాసరలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా 240పిఎసిఎస్ లను ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



ఆదర్శ విద్యార్థుల పోలీస్ స్టేషన్ సందర్శన అవగాహన కల్పించిన ఎస్పై రాహుల్ గైక్వాడ్



ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి) బాలల దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్ను సందర్శించారు ఈ సందర్భంగా ఎస్పై రాహుల్ గైక్వాడ్ విద్యార్థులకు చట్టాలు ఆయుధాల పట్ల అవగాహన తోపాటు నేరాలు,శిక్షల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పడాల సురేందర్ రావు ఉపాధ్యాయులు వర్షిత లక్ష్మి ప్రసన్న సంగీత నాయియా లలిత తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

పండరీపూర్‌కు భక్తజన సందోహం..

ఆదిలాబాద్ నుంచి ప్రత్యేక రైలులో 1,500 మందికి పైగా భక్తుల పయనం

2008 నుంచి కొనసాగుతున్న ప్రత్యేక రైలు యాత్ర..

ఈ ఏడాది 25వసారి ఆధ్యాత్మిక ప్రయాణం



ఆదిలాబాద్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)పండరీపూర్ విఠలేశ్వరుడి దర్శనానికి ఆదిలాబాద్ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న పండరీపూర్ యాత్ర ఈసారి 25వసారి కొనసాగుతుండటంతో భక్తుల్లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా 1,500 మందికి పైగా భక్తులు ప్రత్యేక రైలులో పండరీపూర్‌కు బయలుదేరారు. 2008 నుంచి ఆదిలాబాద్ నుంచి పండరీపూర్‌కు ప్రత్యేక రైలు ద్వారా భక్తుల యాత్ర కొనసాగుతున్నట్లు భక్తుడు సొంటక్కే శ్రీకాంత్ పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ఏటా పెద్ద సంఖ్యలో భక్తులు ఈ యాత్రలో పాల్గొంటూ స్వామివారి దర్శనానికి వెళ్తున్నారు. ఈసారి కూడా రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి నెలకొంది. కుటుంబ సభ్యులు, మహిళలు, వృద్ధులు, యువకులు పెద్ద సంఖ్యలో యాత్రకు తరలివచ్చారు.రైలు బయలుదేరే సమయంలో భక్తుల కోలాహలం కనిపించింది. భక్తిగీతాలు, ఆధ్యాత్మిక నినాదాలతో రైల్వే స్టేషన్ సందడిగా మారింది. పండరీపూర్ యాత్ర తమకు ఎంతో ప్రత్యేకమని, ఏటా స్వామివారి దర్శనం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుంటామని భక్తులు తెలిపారు. ఇన్నేళ్లుగా కొనసాగుతున్న ఈ యాత్ర భక్తుల మధ్య ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. 2008లో ప్రారంభమైన ప్రత్యేక రైలు ప్రయాణం నేటికీ కొనసాగుతూ వేలాది మంది భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పిస్తోంది. 25వసారి నిర్వహిస్తున్న ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం విశేషంగా నిలిచింది.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి ఖానాపూర్ శాసనసభ్యులు ఘన నివాళి



ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి) మాజీ దేశ ప్రధాని తొలి మహిళ సాహస పరిపాలకురాలు ఇందిరాగాంధీ జయంతి నీ ఖానాపూర్ శాసనసభ్యులు ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు దేశ ప్రధానిగా బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడుతూ ఆమె పేర ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లతో బడుగు బలహీన వర్గాలకు గూడు కల్పిస్తూ నేటి నుండి స్వర్గీయ ఇందిరాగాంధీ పేరా ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ పథకాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు గరిబి హఠావో దేశ్కో బచావో అన్న నినాదంతో ఇందిరాగాంధీ పాలన సుసంపన్నంగా చేశారని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు కొనియాడారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

టీఏజీఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

దొడ్డుగూడలో మహాసభల గోడపత్రాల ఆవిష్కరణ



ఆసిఫాబాద్, నవంబర్ 19 ప్రజాజ్యోతి తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వాంకిడి మండలం దొడ్డుగూడలో మహాసభల గోడపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసుల హక్కులకు భంగం కలిగించే ప్రభుత్వ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని, జీవో 3ను పునరుద్ధరించి, జీవో 49ను రద్దు చేయాలని కోరారు. 1/70, పీసా చట్టాల అమలు, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ తదితర 12 డిమాండ్ల సాధన కోసం మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 28న ఆసిఫాబాద్‌లో జరిగే బహిరంగ సభకు ఆదివాసులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు గొడిసెల కార్తీక్, దుర్గం నిఖిల్, దేవిరావు, బాలాజీ, జంగు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసిన ఎమ్మెల్యే



రామరావ్ పటేల్

బాసర నవంబర్ 19 (ప్రజా జ్యోతి) ఇండియన్ రోడ్స్ 85 వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే జాతీయ రహదారి అనుసంధానం తో పాటు రోడ్ల కు నిధులు ఇవ్వాలని వినతి ముధోల్ నియోజకవర్గం లో రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వడంతో పాటు, బాసర నుండి మాహుర్ జాతీయ రహదారి అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ విన్నవించారు.గురువారం



హైదరాబాదులో ని హైటెక్ సిటీలో నిర్వహించిన ఇండియన్ రోడ్స్ 85 వార్షిక సదస్సుకు కేంద్ర మంత్రి హాజరు కావడంతో ఎమ్మెల్యే పటేల్ ఆ కార్యక్రమంలో పాల్గొని సమస్యను తెలియజేశారు. బాసర త్రిబుల్ ఐటీ నుండి బిద్రేల్లి వరకు, అదేవిధంగా దేగాం నుండి బైంసా వరకు ఫోర్ లైన్ రహదారి పనులు ప్రారంభించాలన్నారు. బైంసా సమీపంలో ఉన్న సాత్ పుల్ వంతెన విస్తీర్ణాన్ని పొడిగించాలని కోరారు. వంతెన ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నా యని వాటి ని దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా టెండర్ ప్రక్రియ పూర్తి అయినందున,బెల్ తరోడా నుండి నిర్మల్ వరకు జాతీయ రహదారి పనులు ప్రారంభించాల న్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిని వివరించారు.

ఖానాపూర్ లో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమశీ ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతు ఇందిరా గాంధీ దేశ రాజకీయాల్లో, ఆర్థిక రంగంలో అంతర్జాతీయ దౌత్యనీతిలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. దేశంలో ఆహార స్వయం సమృద్ధి కోసం చేపట్టిన హరిత విప్లవం, సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేసిన బ్యాంకుల జాతీయీకరణ, పేదరిక నిర్మూలన నినాదాలు వంటి ఎన్నో సంస్కరణలను గుర్తు చేసుకున్నారు. 1971 యుద్ధ సమయంలో ఆమె చూపిన దృఢ నాయకత్వం దేశ సమగ్రత కోసం ఆమె పడిన తపన నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళా సాధికారత, ధైర్యసాహసాలు, నిబద్ధతకు ఇందిరా గాంధీ ప్రతీకగా నిలిచారని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు జంగిల్ శంకర్ గొర్రె గంగాధర్ కౌన్సిలర్లు రాజుర సత్యం నిర్మల రమేష్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ నాయకులు అంకం రాజేందర్ దొనికని దయానంద్ కడార్ల గంగ నరసయ్య లక్ష్మీపతి గౌడ్ జన్నారం శంకర్ కావలి సంతోష్ మధిర సత్యనారాయణ ద్యావతి రాజేశ్వర్ షబ్బీర్ జమాల్ కురిసి నయీమ్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

11వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కౌన్సిలర్ రాజూరా సత్యం

ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ పట్టణంలోని 11వ వార్డులొ మాజీ మున్సిపల్ చైర్మన్ అవార్డు కౌన్సిలర్ రాజురా సత్యం స్మార్ట్ కార్డులను గురువారం పంపిణీ చేశారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా సన్న బియ్యంతో పాటు నేటి నుండి ఇందిరా ఇన్సూరెన్స్ పథకాన్ని కూడా కుటుంబాలకు అందజేయడం ప్రజలకు మరింత మేలు చేసే దిశగా ఉందని రాజుర సత్యం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టేరి రాజశేఖర్, షబ్బీర్ పాష,మహేందర్ .రేషన్ షాప్ నిర్వాహకులు కిషన్, రుత్విక్ పలువురు కార్డు



లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)

వి.రాములు





మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్స్ శ్రీకళ, జిల్లా సహకార అధికారి కరుణాకర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లతో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులతో సమీక్ష సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పి సి ఎస్ ఎ పి లో పొందుపరిచిన మొత్తం 16 ప్రశ్నలకు అనుగుణంగా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడంతో పాటు, కొనుగోలు కేంద్రాలు ఎల్-3 స్థాయి ధ్రువీకరణ సాధించేలా కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియతో పాటు రైతులకు చెల్లింపులు సైతం ఎలాంటి జాప్యం లేకుండా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ఏక్యూ నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, ప్రతి స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లు, గన్నీ సంచుల నిల్వలు, రవాణా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ధాన్యం సేకరణ నుంచి రవాణా, చెల్లింపుల వరకు ప్రతి అంశంలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, ఏవైనా అక్రమాలు జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే--ఐజేయూ నూతన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఘన సన్మానం

జర్నలిస్టుల ఐకమత్యంతోనే పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ

-- సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి




మంచిర్యాల, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అనుబంధ సంఘం జిల్లా కార్యవర్గము ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఆకుల రాజు ఘన విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శిగా ఆలుగువెల్లి రమేష్ రెడ్డి ఇటీవల ఎన్నికయ్యారు. ప్రెస్ క్లబ్ నస్పూర్--శ్రీరాంపూర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా టీయూడబ్ల్యూజే--ఐజేయూ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల రాజు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆలుగువెల్లి రమేష్ రెడ్డి గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలు, సంఘం బలోపేతం, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. జర్నలిస్టులంతా ఐకమత్యంతో ఉంటూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని, సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నస్పూర్--శ్రీరాంపూర్ ప్రతినిధులు మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటూ పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవాలని, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ దిశగా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డిలు తమ విలువైన సూచనలు, సలహాలు అందిస్తూ జర్నలిస్టులకు అండగా నిలవాలని, సంఘం తరఫున అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాళ్లబండి రాజన్న, భూపతి రవి, పాదం నరసయ్య, కొండ శ్రీనివాస్, శ్రీపతి రాములు, ఖ్యాతం రాజేష్, వేల్పుల మల్లేష్, కొండ మల్లేష్, ఎస్. వీరస్వామి, జనార్ధన్, డి. నరేందర్, ఏ. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీల్లో పసిడి పతకాలు.. జాతీయ స్థాయికి ఇద్దరు క్రీడాకారుల ఎంపిక

జాతీయ స్థాయిలోనూ పతకాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి

మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



మంచిర్యాల, 19, నవంబర్ (ప్రజాజ్యోతి): గద్వాల్‌లో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీల్లో పసిడి పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పాత మంచిర్యాలకు చెందిన చెట్టి కౌశిక్, నాగుల శశివర్ధన్‌లను మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ అభినందించి ఘనంగా సన్మానించారు. వీరితో పాటు క్రీడాకారులకు శిక్షణ అందించిన కోచ్ మైదం సుజిత్‌ను కూడా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి పోటీల్లో పసిడి పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాకారులను ఆశీర్వదించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మంచిర్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాత మంచిర్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆర్టీఐ చట్టం కీలకం

ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనానికి సమాచార హక్కు చట్టం దోహదం

అవగాహన సదస్సులో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి



మంచిర్యాల, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడానికి సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ఎంతో కీలకమని సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి అన్నారు. ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంపొందించుకొని, తమకు రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్‌లో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో గురువారం సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి చట్టం ఉద్దేశాలు, లక్ష్యాలు, ప్రజలకు కలిగే ప్రయోజనాలు సమాచారాన్ని పొందే విధానాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం సామాన్య పౌరుడికి లభించిన శక్తివంతమైన ప్రజాస్వామ్య ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో జరిగే పరిపాలనా వ్యవహారాలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగం తదితర అంశాలపై ప్రజలు చట్టబద్ధంగా సమాచారాన్ని కోరవచ్చని తెలిపారు. చట్టంపై సరైన అవగాహన లేకపోవడంతో చాలామంది తమ హక్కులను వినియోగించుకోలేకపోతున్నారని అన్నారు. సమాచారాన్ని పొందేందుకు దరఖాస్తు చేసే విధానం, నిర్ణీత గడువులో సమాచారం అందకపోతే మొదటి అప్పీల్, రెండో అప్పీల్ చేసుకునే ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంపొందించడానికి, అవినీతిని అరికట్టడానికి, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పర్యవేక్షించడానికి ఆర్టీఐ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అనే విషయాలను తెలుసుకోవడానికి కూడా ఈ చట్టం దోహదపడుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు వై. హేమలతతో పాటు మంచిర్యాల, జగిత్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన సమితి సభ్యులు ఉప్పుల రామకిషన్, కాసార్ల శ్రీనివాస్, సుంకరి భుజంగరావు, ఐలేని రాజేశ్వర్ రెడ్డి, ఎన్. తిరుపతి, ఆదినారాయణ, అవినాష్, చిందం మల్లేష్, యోసేప్, తిరుపతి, వెంకటస్వామి, హన్మకొండ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతోనే రైతులకు భరోసా

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19,(ప్రజా జ్యోతి) ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడి ఖర్చులు గణనీ యంగా తగ్గి, వాతావరణ మార్పులను తట్టుకుని మె రుగైన దిగుబడులు సాధిం చవచ్చని జిల్లా కలెక్టర్ రాజ ర్షిషా అన్నారు. గురువారం బేలా మండలం చాంద్‌పల్లి గ్రామంలో సీపీఎఫ్ సంస్థ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన అవగాహ న కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సూచనలు, సలహాలు అం దజేశారు.ముందుగా సిపి ఎఫ్ సహకారంతో దర్గాజీ అనే రైతు సాగు చేస్తున్న పంటలను, ఎరువు తయా రీ, పంట నమోదును క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వ్యవ సాయ విధానాల గురించి అధికారులను, రైతులను వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యానవన పంటలతో పాటు పత్తిలోనూ జీవామృతం, నీ మాస్త్రం వినియోగిస్తూ ప్రకృ తి సాగు చేస్తున్న స్థానిక రై తులను అభినందించారు. జిల్లాలోని 30 క్లస్టర్లలో బ యో రిసోర్స్ కేంద్రాలను ఏ ర్పాటు చేసి, ఒక్కో కేంద్రాని కి రూ.లక్ష విలువైన పరి క రాలను అందిస్తున్నట్లు తెలి పారు. ప్రకృతి సాగు చేసే రైతులకు, వరద బాధితు ల కు ఉద్యానవన శాఖ ద్వారా పనస, మునగ, వెదురు మొక్కలను పంపిణీ చేస్తు న్నామన్నారు. జిల్లాలో 35 నుంచి 36 శాతం వర్షపాతం లోటు నమోదైన నేపథ్యం లో, పంట నష్టంపై వ్యవసా య అధికారులు క్షేత్రస్థాయి లో సర్వే చేసి మొబైల్ యా ప్ లో నమోదు చేస్తున్నారని వివరించారు. జిల్లాలోని 101 క్లస్టర్లలో సాగుతున్న ఈ ప్రక్రియకు రైతులు సహ కరించి ఏఈఓల వద్ద వివ రాలు నమోదు చేయించు కోవాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నం దున పత్తి తొలగించిన త ర్వాత జొన్న, మొక్కజొన్న కు బదులుగా తక్కువ నీటి తో త్వరగా పండే శనగ, పప్పుధాన్యాలు, నూనెగింజ లు, ఉద్యానవన పంటలను సాగు చేయాలని కోరారు. పంటల అనంతరం ఖాళీగా ఉన్న పొలాల్లో వీబీజీ రాంజీ పథకం ద్వారా ప్రతి కుటుం బానికి 125 రోజుల పని క ల్పిస్తామని, దీనివల్ల ఏడాది కి రూ.50 వేల నుంచి రూ. 60 వేల వరకు ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి పంట కుంటలు, ఊటకుంటలు, పొలం బాటలు, ఇంకుడు గుంతలు, పశువుల తొట్టెలు, చెక్‌డ్యామ్‌లు నిర్మించుకోవాలని సూచించారు. బేలా మండలం లో త్వరలో నేకస్టమ్ హైరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. పత్తి ఏరివేత తర్వాత కట్టెలను కాల్చడం వల్ల భూసా రం దెబ్బతింటుందని, వాటిని కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలని రైతులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం రేపటి నుంచి ప్రా రంభిస్తున్న 'ఇందిరమ్మ కు టుంబ జీవిత బీమా పథ కం'లో 18 నుంచి 59 ఏళ్ల వయసు గల వారందరూ పేర్లు నమోదు చేసుకోవా ల ని పిలుపునిచ్చారు. గ్రామా ల్లో నిర్వహించే శిబిరాలకు రేషన్ కార్డు, ఆధార్, మొబై ల్ నంబర్‌తో హాజరై వివ రా లు నమోదు చేయిస్తే రూ.5 లక్షల బీమా రక్షణ లభిస్తుం దని చెప్పారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన స మావేశంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించి, ఫుడ్ సెక్యూరిటీ, కన్సర్వేషన్ ప్రా జెక్ట్ పుస్తకాన్ని ఆవిష్కురిం చారు. ఆ తదుపరి రైతును కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్ర త్యేక అధికారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, డీ హెచ్ఎస్ఓ దిలీప్ కుమార్, ఇంచార్జి డిఏఓ శ్రీధర్, ఎంపీ డీఓ మహేష్ కుమార్, ఎంఆ ర్ఓ ప్రవీణ్ కుమార్, ఎంఏఓ సాయి తేజ రెడ్డి, శాస్త్రవేత్త లు, సర్పంచ్ కోరంగే మంగ ళ, సీపీఎస్ సంస్థ డైరెక్టర్ గిరిజా, సంస్థ ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచు లు, గ్రామ పెద్దలు, గ్రామస్థు లు, రైతులు, ఇతర అధికా రులు, సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.





ఎండిన పంటలకు నష్టపరిహారం ఇప్పిస్తాం



నర్సాపూర్ రైతులకు కేటీఆర్ భరోసా

దండేపల్లి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి): దండేపల్లి మండలం నర్సాపూర్‌లో సాగునీరు లేక ఎండిపోయి, ఇటీవల ఓ రైతు నిప్పు అంటించిన పొలాలను బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఫోన్ ద్వారా బాధిత రైతులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాట్లాడించారు. ఎండిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించేలా ఒత్తిడి తెస్తామని, రైతులు అధైర్యపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు.అనంతరం విజిత్ కుమార్ మాట్లాడుతూ.. దండేపల్లి, లక్సెట్టిపేట, హాజీపూర్ మండలాల్లో నీరు లేక 80 శాతం పొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ,ముఖ్యమంత్రి నిర్లక్ష్యం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. కడెం, గూడెం లిఫ్ట్, కాళేశ్వరం ప్రాజెక్టుల ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు

స్లేట్ పాఠశాలలో సాహిత్య రాత్రి 3.0- కార్పే నాక్టెమ్ కార్యక్రమం



జన్నారం,నవంబర్19(ప్రజాజ్యోతి) స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ సీబీఎస్ఈ పాఠశాలలో ప్రిన్సిపల్ షిరీన్ ఖాన్ నాయకత్వంలో సాహిత్య రాత్రి 3.0– కార్పే నాక్టెమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాలలో బస చేశారు. ప్రతి కార్యక్రమంలో విద్యార్థులే వ్యాఖ్యాతలుగా, ప్రదర్శకులుగా, నాయకులుగా వ్యవహరించేలా ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికి తీశారు. బస చేసిన విద్యార్థులకు హిందీ సాహిత్యము, ఆంగ్ల సాహిత్యం, తెలుగు సాహిత్యము, ఇంటర్వ్యూ వంటి కార్యక్రమాలు నిర్వహించి, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీశారు. వీటితోపాటు విద్యార్థి క్యాబినెట్ సమావేశం, బృంద ఆటలు, సామూహిక భోజనం,చర్చా వేదిక మరియు చిత్రలేఖనం, క్యాంపు ఫైర్, సినిమా ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా యోగాభ్యాసం, ప్రకృతి నడక, జుంబా నృత్యాలు నిర్వహించారు. ఈ రెండు రోజుల కార్యక్రమాలు ప్రిన్సిపల్ షిరీన్ ఖాన్, అకాడమిక్ డైరెక్టర్ జాకీర్ అహ్మద్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ కు చెందిన ప్రముఖ సాహితీవేత్త, కవి, వక్త మరియు విద్యావేత్త కేఎస్ అనంతా చార్య మాట్లాడుతూ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి నిర్వహించిన ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ సాహిత్య రాత్రి విద్యార్థులకు కేవలం వినోదాన్ని మాత్రమే కాకుండా ఎన్నో విలువైన అనుభవాలను, ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తి, భాషా నైపుణ్యాలు, భావవ్యక్తీకరణ మరియు పటనాసక్తి పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపల్ శిరీన్ ఖాన్ అకడమిక్ డైరెక్టర్ జాకీర్ అహ్మద్ లను అభినందించారు.

ఇందిరాగాంధీ జయంతి వేడుకలు.



దండేపల్లి, నవంబర్ 19(ప్రజాజ్యోతి)మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి నెల్కి వెంకటాపూర్ సహకార సంఘం చైర్మన్ ముత్యాల శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర రాజేశ్వర్ నాయక్,వార్డు సభ్యుడు కట్కూరి రాజన్న, కాంగ్రెస్ నాయకులు అజీద్,బొలిశెట్టి సత్తయ్య, కొండు గోపాల్, పన్నాల భూపతి, టేకుమట్ల చంద్రయ్య,రవి,మహిళా నాయకురాలు తిరుపతమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

కార్తీక శుద్ధ దశమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి

సామూహిక వ్రతాలు నిర్వహించుకున్న 185 మంది దంపతులు

కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు అధికారులు



దండేపల్లి, నవంబర్ 19(ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గుట్టపై వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో గురువారం (నవంబర్ 19) కార్తీక శుద్ధ దశమి వేడుకలు వైభవంగా జరిగాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జిల్లా నలుమూలల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా 185 మంది దంపతులు భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించుకున్నారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి, దీప దానాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లు, తాగునీటి వసతి, వాహనాల నియంత్రణతో పాటు లడ్డూ, పులిహోర ప్రసాదాల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

కార్తీక పౌర్ణమి ఏర్పాట్లపై పోలీసుల పరిశీలన

ఈ నెల 24న జరగనున్న కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు భక్తులు మరింత భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ మేరకు లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, దండేపల్లి ఎస్ఐ రాజవర్ధన్ ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. భక్తుల క్యూలైన్లు, వాహనాల పార్కింగ్ స్థలాలు, టికెట్, ప్రసాద విక్రయ కౌంటర్లు, అన్నదానం జరిగే ప్రాంతాలను పరిశీలించి, భద్రత మరియు రద్దీ నియంత్రణపై ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు సింగరేణి పాలిటెక్నిక్ విద్యార్థుల తల్లిదండ్రులతో జీఎం ప్రత్యేక సమావేశం

విద్యార్థుల విద్యాప్రగతి, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధిపై చర్చ



మంచిర్యాల, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ జనరల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ నేడు శ్రీరాంపూర్ సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు జరిగే ఈ సమావేశంలో విద్యార్థుల విద్యాప్రగతి, పరీక్షా ఫలితాలు, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై చర్చించనున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రూపొందించాల్సిన ప్రణాళికలను తల్లిదండ్రులకు వివరించనున్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, తల్లిదండ్రుల పాత్రతో పాటు పరస్పర సహకారం ప్రాధాన్యతను తెలియజేయనున్నారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై తమ విలువైన సలహాలు, సూచనలు అందించి సమావేశాన్ని విజయవంతం చేయాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు.

దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

దళిత నాయకుడు సురేష్‌కు న్యాయం చేయాలి..

దళిత, గిరిజన సంఘాల డిమాండ్



ఆసిఫాబాద్, నవంబర్ 19 ప్రజా జ్యోతి దళిత నాయకుడు చాపిడి సురేష్‌పై దాడికి పాల్పడిన బామ్మే రాజారాంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఆదివాసీ గిరిజన టైగర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాక కిషన్, ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ.. సాలెగూడ గ్రామంలో మురుగు కాలువ నిర్మాణం విషయంలో గ్రామ సర్పంచ్‌తో గ్రామస్తుల సమక్షంలో మాట్లాడుతున్న సురేష్‌ను బామ్మే రాజారాం కులం పేరుతో దూషించి దాడి చేయడం అమానుషమన్నారు. ఈ ఘటనలో సురేష్ ఎడమ చెంప, చెవికి తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు.గ్రామ సమస్యలను ప్రశ్నించినందుకు దళిత నాయకుడిపై దాడి చేయడం సమంజసం కాదన్నారు. బాధితుడికి న్యాయం జరిగేలా పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే డీఎస్పీ బి. అశోక్, సీఐ నీలం రవితో ఈ విషయంపై మాట్లాడినట్లు తెలిపారు. గిరిజన మహిళా సంఘం అధ్యక్షురాలు దరావత్ పుష్పలత, టైగర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందూరు ధర్ము మాట్లాడుతూ దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. సురేష్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి నగేష్, వినోద్, రంటేంకి అక్షర, దుర్గం రేవతి తదితరులు పాల్గొన్నారు.

గూడెంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

33/11 కేవీ సబ్‌స్టేషన్ టెక్నికల్ ఛార్జ్

విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం



ఆసిఫాబాద్ నవంబర్ 19 ప్రజా జ్యోతి గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా టీజీఎన్‌పీడీసీఎల్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గురువారం టెక్నికల్ ఛార్జ్ చేశారు. సంస్థ డైరెక్టర్లు వి. మోహన్‌రావు (ప్రాజెక్ట్స్), టి. మధుసూధన్ (ఆపరేషన్స్) ఈ ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 132 కేవీ కొటాల సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 33 కేవీ బెజ్జూర్ ఫీడర్‌కు అనుసంధానంగా గూడెం సబ్‌స్టేషన్‌ను నిర్మించినట్లు తెలిపారు. దీంతో గూడెం పరిసర గ్రామాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా సామర్థ్యం పెరగడంతో పాటు లోడ్ నిర్వహణ సులభతరమవుతుందని వివరించారు.కొత్త సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో గృహ, వ్యవసాయ, వాణిజ్య వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందనున్నాయని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ డిమాండ్ పెరిగినా అంతరాయాలు లేకుండా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎస్ఈ (ఆపరేషన్స్) జాడే ఉత్తమ్‌తో పాటు డీఈలు, ఏడీఈలు, ఏఈలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చోడ ప్రధాన రహదారి పెండింగ్, సెంట్రల్ లైటింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి





ఆర్ అండ్ బి అధికారులకు దిశానిర్దేశం చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇచ్చోడ, నవంబర్ 19, (ప్రజా జ్యోతి) ఇచ్చోడ మండల కేంద్రంలో ని ప్రధాన రహదారి పెండిం గ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయడంతో పాటు, డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్,మి గిలిన లింక్ రోడ్ల నిర్మాణ ప నులను వేగవంతం చేయా లని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధికారులను ఆదే శించారు. గురువారం ఇచ్చో డ మండల కేంద్రం లోని ప్ర ధాన రహదారిని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి, పెం డింగ్ పనుల పురోగతిని అ ధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ తంలో తాను ఎమ్మెల్యే అ భ్యర్థిగా ఉన్న సమయంలో, కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉ న్నప్పుడు ఇచ్చోడ ప్రధాన ర హదారి అభివృద్ధి కోసం రూ 13 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలిచి న అనంతరం తన హయాం లో చేపట్టిన మొట్టమొదటి రహదారి అభివృద్ధి పనులు గా ఇచ్చోడ ప్రధాన రహదా రి పనులను ప్రారంభించి, ఇ ప్పటికే సుమారు 50 శాతం పనులు పూర్తి చేయించిన ట్లు తెలిపారు. మిగిలిన ర హదారి పనులతో పాటు డ్రైనేజీ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, లింక్ రోడ్లు, సీసీ రో డ్ల పనులను కూడా త్వర లోనే పూర్తి చేసి ఇచ్చోడ ప ట్టణాన్ని అన్ని విధాలుగా అ భివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్ అండ్ బిఈఈ, ఇచ్చోడ మండల పార్టీ కన్వీనర్ కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు, పార్టీ నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ఇంటికి వెళ్లి ఆసరా మంజూరి పత్రలను అందించిన మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ షోయెబ్ హుస్సేన్



ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన వితంతువులు, వికలాంగులు ఒంటరి మహిళలకు ప్రభుత్వం తరపున చేయూత పెన్షన్లు మంజూరు కావడంతో, మంజూరైన పెన్షన్ పత్రాలను మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ షోయబ్ హుస్సేన్ గురువారం లబ్ధిదారుల ఇంటి ఇంటికి వెళ్లి అందజేశారు.వికలాంగులు, వృద్ధులు ఇతర ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులు పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారిని ఇబ్బంది పెట్టకూడదనే మానవతా దృక్పథంతో స్వయంగా నివాసాలకు వెళ్లి పెన్షన్ మంజూరు పత్రాలను అందజేయడం గమనార్హం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ షోయబ్ హుస్సేన్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నసీర్ అహ్మద్, మెహరాజుద్దీన్, వహాబ్, సఫ్దర్ అలీ, వార్డు ఆఫీసర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ--2024 ఉపాధ్యాయులకు ప్రొబేషన్ ఉత్తర్వులు జారీ చేయాలి

రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి.. రెండో వార్షిక ఇంక్రిమెంట్ కోసం ఎదురుచూపులు

పీ.ఆర్.టీ.యూ.టీఎస్ జిల్లా శాఖ విజ్ఞప్తి



ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) 2024 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయుల ప్రొబేషన్ డిక్లరేషన్ ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని పీ.ఆర్.టీ.యూ.టీఎస్ ఆదిలాబాద్ జిల్లా శాఖ వారు జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు . డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయుల రెండేళ్ల సర్వీసు కాలం 2026 అక్టోబరు 9 నాటికి పూర్తయిన నేపథ్యంలో అర్హులైన వారందరికీ ప్రొబేషన్ డిక్లరేషన్ ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేసారు.ఇప్పటికే రాష్ట్రంలోని దాదాపు ఎనిమిది జిల్లాల్లో ప్రొబేషన్ డిక్లరేషన్ ప్రక్రియ పూర్తయినట్లు తమ దృష్టికి వచ్చిందని సంఘం ప్రతినిధులు తెలిపారు. అదే తరహాలో ఆదిలాబాద్ జిల్లాలోనూ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ఉపాధ్యాయులకు ఉత్తర్వులు అందించాలని కోరారు.ప్రొబేషన్ డిక్లరేషన్ ఉత్తర్వులు జారీ అయితే ఉపాధ్యాయులకు రావాల్సిన రెండో వార్షిక ఇంక్రిమెంట్ మంజూరుకు మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు తమకు రావాల్సిన ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి ఆలస్యం చేయకుండా ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు పీ.ఆర్.టీ.యూ.టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19,(ప్రజా జ్యోతి) ఐఆర్ సి 85 వవార్షిక సమావేశంలో పాల్గొనేందుకు గురువారం హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మ ర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆదిలా బాద్ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలతో కూడిన వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు. ఆదిలాబాద్ లో ప్రతిపాదిత రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రా ధాన్యత క్రమంలో అనుమ తులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఆదిలా బాద్‌లో ఏర్పాటు కానున్న జాయింట్ యూజర్ ఎయి ర్‌ఫీల్డ్, డిఫెన్స్ ట్రైనింగ్ సెంటర్లు, రక్షణరంగ మౌలిక సదుపాయా లు, మెగా ఇండ స్ట్రియల్ పార్క్‌కు మెరుగైన రవాణా అనుసంధానం కల్పించేందుకురింగ్ రోడ్డు ఎంతో కీలకమని వివరించారు. రింగ్ రోడ్డు నిర్మాణం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఉత్తర తెలంగాణలో ఆ దిలాబాద్ ఒక ప్రధాన అభివృద్ధి కేంద్రంగా ఎదుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంక ర్ కేంద్ర మంత్రి గడ్కరీ కి వివరించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకల నిర్వహణపై జిల్లా అధికారుల సమీక్ష



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 19 ,(ప్రజాజ్యోతి) ఉక్కు మనిషి, స్వాతంత్ర భారత తొలి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఏడాది పొడవునా నిర్వహించాల్సిన వివిధ కార్యక్రమాలపై నిర్మల్ జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) రాథోడ్ రమేష్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ ఛాంబర్‌లో ఈ సమావేశం జరిగింది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తితో ప్రజల్లో జాతీయ సమైక్యత, సమగ్రతలను పెంపొందించేలా జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందించాలని అధికారులు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజల భాగస్వామ్యంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ సమావేశంలో డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

డీసీసీ అధ్యక్షులు నరేష్ జా దవ్ తో కలిసి నివాళులు అర్పించిన ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19, (ప్రజా జ్యోతి) భారతదేశపు తొలి మహిళా ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ క మిటీ కార్యాలయంలో జ యంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, జిల్లా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆదిలాబా ద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఇంది రా గాంధీ చిత్రపటానికి పూ లమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశంలో పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయ మణి నేతలు కొనియా డుతూ, నినాదాలు చేస్తూ వారిని స్మరించుకున్నారు. అనంతరం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని చిన్నపిల్లల వార్డును సందర్శించి రోగులకు, చి న్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మ న్ మల్లెపుల నర్సయ్య, మా జీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, టీపీసీసీ మాజీ ప్రధా న కార్యదర్శి గంద్రత్ సుజా త, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు, మావల స ర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు ఖిజర్ పాషా, కౌన్సిలర్ అన్నపూర్ణ, మావల మండల అధ్యక్షుడు సురేష్, మాజీ టీటీడీ బో ర్డు సభ్యులు బెజ్జంకి అనిల్, మాజీ కౌన్సిలర్ గౌళి సంజ య్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పె ద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై నాగభూషణ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థుల అవగాహన ర్యాలీ





బాసర, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల కలిగే వాతావరణ మార్పులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నాగభూషణ విద్యాలయం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాలనుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎల్‌నినో ప్రభావాలు, వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో మార్పులు, నీటి సంరక్షణ వంటి అంశాలపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు.ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడం నీటిని పొదుపుగా వినియోగించడం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులు నినాదాల ద్వారా సందేశాన్ని అందిం చారు. విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పాఠశాల ప్రిన్సిపల్ బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సులోచన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోనాల పిఏసిఎస్ పీఠం పై కన్ను రేసులో ఆశావహుల సందడి



సోనాల, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): సోనాల ప్రాథమి క వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. సహకార సంఘం పాలకవర్గ పదవుల నేపథ్యంలో చైర్మన్ పదవి పై ఆశావహులు కన్నేశారు. దీంతో గ్రామంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. చైర్మన్ పదవి మహిళకు కేటాయించినట్లయితే గతంలో జిల్లా మహిళ జనరల్ సెక్రటరీగా పనిచేసిన అనుభవమున్న నల్ల అరుణారెడ్డి కి కేటాయిం చాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నల్ల విజయ భాస్కర్ రెడ్డి కోరుతున్నారు. మరియు బీసీ సామాజిక వర్గం నుండి ప్రస్తుత మండల కన్వీనర్ గాజుల పోతన్న, అదేవిధంగా పిఎసిఎస్ డైరెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉన్న లోలపు పోశెట్టి, ఇరువురు కూడా చైర్మన్ రేసులో ఉన్నట్టు సమాచారం. సహకార సంఘం ద్వారా రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందేలా పనిచేసే సమర్థవంతమైన పాలకవర్గం రావాలని రైతులు ఆకాంక్షిస్తున్నారు.

రిమ్స్ ఆసుపత్రికి కొత్త బాస్‌లు

బాధ్యతలు స్వీకరించిన రిమ్స్ డైరెక్టర్, సూపరింటెం డెంట్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19,(ప్రజా జ్యోతి) వరుస ఘటనలతో బాంబే లు ఎత్తిపోయిన ఆదిలాబాద్ రిమ్స్‌ను గాడిలో పెట్టి ప్రశాంత వాతావరణం లో ఉంచేందుకు ఉన్నతాధికార యంత్రాంగం చేస్తున్న కృషి లో భాగంగా పాత బాస్‌లను ఇక్కడి నుండి బదిలీ చే స్తూ కొత్త బాస్ లను నియ మించింది. ఈ మేరకు గాడి తప్పిన రిమ్స్ పాలన ను గాడిలో పెట్టేందుకు వచ్చిన కొత్త బాస్‌లు ముందుగా జిల్లా కలేక్టర్ రాజర్షిషా ను కలిసి రిమ్స్‌లో తమ బాద్య తలు స్వీకరించారు. రిమ్స్ డైరెక్టర్ గా బలిరాం చిక్టే,సూ పర్ స్పెషాలిటీ మెడికల్ సూ పరింటెండెంట్ గా పి.సత్య నారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో జిల్లా కలెక్టర్ రాజర్షిషాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, రిమ్స్, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, కార్యకలాపాలు సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఇద్రీస్ అక్బానీ, తదితరులు పాల్గొ న్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలి

జిల్లా కలెక్టర్ రాజర్ని షా



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19,(ప్రజా జ్యోతి) జిల్లాలోని ప్రభుత్వ ఆసుప త్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు వైద్యాధికారు లు కృషి చేయాలని జిల్లా క లెక్టర్ రాజర్ని షా ఆదేశించా రు. గురువారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో వైద్యా ధికారులు, ప్రోగ్రాం అధికారు లతో వైద్య ఆరోగ్య శాఖ కా ర్యక్రమాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ, రాష్ట్ర స్థాయి సూచికల్లో జిల్లా ర్యాంకును ప్రతి వారం మెరుగుపరిచేలా పీహెచ్‌సీ, ప్రోగ్రాం వారీగా ప్ర గతి సాధించాలని సూచిం చారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆ సుపత్రుల్లో ప్రసవాలు సు మారు 60 శాతంగా ఉన్నా యని, వీటిని మరింత పెం చాలని స్పష్టం చేశారు. గర్భి ణుల నమోదు మొదటి త్రై మాసికంలోనే జరిగేలా చూ డాలని, రెండో, మూడో త్రై మాసికాల్లో నమోదు కావ డానికి గల కారణాలను నెల వారీగా విశ్లేషించాలని, హైరి స్క్ గర్భిణులను సకాలంలో గుర్తించి నిరంతరం పర్యవే క్షించాలన్నారు. తీవ్ర రక్తహీ నత ఉన్నవారికి ఎఫ్‌సీఎం ఇంజక్షన్లు ఇవ్వడం కొనసా గించాలని, 180 ఐఎఫ్ఏ మాత్రల పంపిణీ వివరాల ను ఆన్‌లైన్‌లో నమోదు చే యాలని ఆదేశించారు. మా రుమూల ప్రాంతాల్లోని గర్భి ణులను కేవలం వర్షాకాలం లోనే కాకుండా ఏడాది పొడ వునా ముందస్తుగా బర్త్ వె యిటింగ్ రూమ్‌లకు తర లించాలని సూచించారు. రిమ్స్‌లోని ఎస్ ఎన్ సీయూ లో చికిత్స అనంతరం కోలు కుని డిశ్చార్జ్ అయ్యే శిశు వుల శాతాన్ని కనీసం 90 శాతానికి పెంచాలని ఆదే శించారు. రిమ్స్ క్రిటికల్ కేర్ విభాగంలోనూ గేట్‌పాస్ వి ధానం అమలు చేసి, రోగుల సహాయకుల కోసం వెయి టింగ్ ఏరియాలో కుర్చీలు, ఫ్యాన్లు, మైక్ సిస్టమ్ ఏర్పా టు చేయాలని ఆదేశించా రు. వ్యాధి నిరోధక టీకాల వివరాలను ఎప్పటికప్పుడు 'యూ-విన్' పోర్టల్‌లో వంద శాతం నమోదు చేయాల న్నారు. ఆర్బీఎస్కే బృందా లు పాఠశాలల్లో నిర్వహించే పరీక్షల్లో వ్యాధులు గుర్తించి న పిల్లల వివరాలను హెల్త్ కార్డుల్లో నమోదు చేసి, రి మ్స్‌కు రిఫర్ చేసిన తర్వాత వారి ఆరోగ్య పరిస్థితిని ని రంతరం ఫాలోఅప్ చేయా లని స్పష్టం చేశారు. 30 ఏ ళ్లు దాటిన వారందరికీ ఎ న్సీడీ స్క్రీనింగ్ వంద శాతం పూర్తి చేసి, చికిత్స పొందు తున్న వారి వివరాలను ఆ న్ లైన్‌లో అప్‌డేట్ చేయాల ని ఆదేశించారు. పీవీటీజీ గ్రామాల్లోని ప్రజలకు మెరు గైన వైద్యం అందేలా 13 పీ ఎం జన్‌మన్ వాహనాలను సమర్థంగా వినియోగించు కోవాలని, వైద్యాధికారులు స్వయంగా ఆయా గ్రామాల కు వెళ్లి గర్భిణులకు అవ గా హన కల్పించాలని సూచిం చారు. అలాగే టీబీ, లెప్రసీ, ఎయిడ్స్, పీసీపీఎన్‌డీటీ త దితర కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు.ఈ సమావే శంలో స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, డీఎంహెచ్ఓ సాధన, రిమ్స్ పర్యవేక్షకులు వెంకట్, బో థ్, ఉట్నూర్, నార్నూర్ సీ హెచ్ సీల సూపరింటెండెం ట్లు, ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధి కా రులు, తదితరులు పాల్గొ న్నారు.

చెట్లపల్లి అనిల్ పై సస్పెన్షన్ ఎత్తివేత



సోనాల, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): సోనాల మండలానికి చెంది న సోనాల మాజీ పట్టణ అధ్యక్షుడు చెట్లపల్లి అనిల్ పై కాంగ్రెస్ పార్టీ వీధించిన సస్పెన్షన్ను పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ ఎత్తివేస్తున్నట్టు, పార్టీ క్రియాల కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. పార్టీ సస్పెన్షన్ ఎత్తివేసిన జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను, పార్టీ నిర్ణయాల ను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మరింత కృషి చేస్తానని, కార్యకర్తలు అందరితో కలిసి పనిచేయడానికి సంసిద్ధంగా ఉన్నానని చెట్లపల్లి అనిల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, సోనాల మండల అధ్యక్షులు గాజుల పోతన్న, పట్టణ అధ్యక్షులు కసరే పోతన్న, నియోజకవర్గ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత ఎల్లాపూర్ లో పెన్షన్ మంజూరి పత్రాలు,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి



ఖానాపూర్ నవంబర్ 19(ప్రజా జ్యోతి) ప్రభుత్వం కొత్త పెన్షన్లను మంజూరు చేసిన పత్రాలను ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి గురువారం అందజేశారు వికలాంగులు వితంతులు ఒంటరి మహిళతో పాటు రానున్న రోజుల్లో వృద్ధాప్య పింఛన్లు కూడా మంజూరు అవుతాయని అన్నారు అనంతరం ఆ గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా ఉన్నందున ప్రజలంతా ప్రభుత్వానికి మద్దతుగా భవిష్యత్తులో మెలగాలని ప్రశాంత్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

సోనాలలో ఘనంగా ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు



సోనాల, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలను సోనాల మండల కేంద్రంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల కన్వీనర్ గాజుల పోతన్న మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. హరిత విప్లవం, బ్యాంకుల జాతీయాకరణ వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సోనాల టౌన్ ప్రెసిడెంట్ కసిరే పోతున్న, పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్, రామ్ చందర్, కాకాజీ, అమృత్ రావు పాటిల్, నరేందర్, రాందాస్, బాలాజీ, పరశురాం, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

గోసంపల్లె లో కాంగ్రెస్ శ్రేణుల ఇందిరమ్మ జయంతి



ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)భారత దేశ మాజీ ప్రధాని దివంగ తా నేత శ్రీమతి ఇంద్ర గాంధీ జయంతి వేడుకలు ఖానాపూర్ మండలంలోని గోసంపల్లె లొ కాంగ్రెస్శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నేతలుఇందిరా సేవలు స్మరించుకు న్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఇచ్చోడలో ఘనంగా ఇందిరాగాంధీ 109 జయంతి వేడుకలు

ఇచ్చోడ 19 నవంబర్.(ప్రజాజ్యోతి)ఇచ్చోడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ తొలి మహిళ ప్రధాని మంత్రి శ్రీ మతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది వారు దేశానికి చేసిన ఎన్నో సేవలను గుర్తుకు తెచ్చుకోవడం జరిగింది దేశ ఐక్యత సమృద్ధి కోసం ఆమె చేసిన సేవలు స్మరించుకోవడం జరిగిందిఈ యొక్క కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి అదిలాబాద్ జిల్లా మైనార్టీవైస్ చైర్మన్ మహమ్మద్ ముస్తఫా అదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ కొత్తూరు లక్ష్మణ్‌లి అదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ బద్దుల జైపాల్ ఆదిలాబాద్ జిల్లా సెక్రెటరీ బద్దం పురుషోత్తం రెడ్డి అదిలాబాద్ జిల్లా మైనార్టీ సెక్రెటరీ అబ్దుల్ రషీద్ ఏఎంసీ డైరెక్టర్ బైరి లచ్చన్న ఇచ్చోడ మండల అధికార ప్రతినిధి బొజ్జ రవి ఇచ్చోడ జనరల్ సెక్రెటరీ పట్ల గోవర్ధన్ మజర్ సెక్రెటరీ ఎక్స్ సర్పంచ్ షేక్ మహబూబ్ మాజీ ఏఎంసి డైరెక్టర్ కదం శివాజీ సీనియర్ నాయకులు షఫీ అహ్మద్ నాయకులు వహీద్ షేక్ యాకోబ్ సాదిక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారుచ్చోడ 19 నవంబర్.(ప్రజాజ్యోతి)ఇచ్చోడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ తొలి మహిళ ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది వారు దేశానికి చేసిన ఎన్నో సేవలను గుర్తుకు తెచ్చుకోవడం జరిగింది దేశ ఐక్యత సమృద్ధి కోసం ఆమె చేసిన సేవలు స్మరించుకోవడం జరిగిందిఈ యొక్క కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి అదిలాబాద్ జిల్లా మైనార్టీవైస్ చైర్మన్ మహమ్మద్ ముస్తఫా అదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ కొత్తూరు లక్ష్మణ్‌లి అదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ బద్దుల జైపాల్ ఆదిలాబాద్ జిల్లా సెక్రెటరీ బద్దం పురుషోత్తం రెడ్డి అదిలాబాద్ జిల్లా మైనార్టీ సెక్రెటరీ అబ్దుల్ రషీద్ ఏఎంసీ డైరెక్టర్ బైరి లచ్చన్న ఇచ్చోడ మండల అధికార ప్రతినిధి బొజ్జ రవి ఇచ్చోడ జనరల్ సెక్రెటరీ పట్ల గోవర్ధన్ మజర్ సెక్రెటరీ ఎక్స్ సర్పంచ్ షేక్ మహబూబ్ మాజీ ఏఎంసి డైరెక్టర్ కదం శివాజీ సీనియర్ నాయకులు షఫీ అహ్మద్ నాయకులు వహీద్ షేక్ యాకోబ్ సాదిక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు



ఖేలో ఇండియా 8వ ఎడిషన్ పై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19,(ప్రజా జ్యోతి) ఖేలో ఇండియా 8వ ఎడిష న్ క్రీడా పోటీలపై జిల్లా వ్యా ప్తంగా విస్తృత ప్రచారం ని ర్వహించి, ప్రజల్లో ముఖ్యంగా యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బు ధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ గోడం నా గేశ్‌తో కలిసి ఖేలోఇండియా 8వ ఎడిషన్‌కు సంబంధిం చిన ప్రచార పోస్టర్లు, లోగో లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా క లెక్టర్ మాట్లాడుతూ, ఖేలో ఇండియా 8వ ఎడిషన్ నిర్వహణలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం లభించడం గర్వకారణమన్నారు. ఈ నెల 15న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్రీడల శా ఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆ ధ్వర్యంలో ఖేలో ఇండియా ప్రచారానికి సంబంధించిన 'పాలోపిట్ట' లోగో, మస్కట్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రచార పోస్టర్లు, బ్యాన ర్లు, కటౌట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.యువత, విద్యార్థులకు క్రీడల ప్రాధా న్యతను తెలియజేస్తూ వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసి, యువ క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ ప్రచార కార్య క్రమాన్ని విజయవంతం చే యాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి. అనూష, ప్ర జాప్రతినిధులు, జిల్లా యు వజన, క్రీడల శాఖ అధికారులు దయానంద్, పార్థ సా రథి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందిం చడమే లక్ష్యం

ప్రత్యేక గ్రీవెన్స్ కాల్ సెంటర్ ఏర్పాటు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19,(ప్రజా జ్యోతి) జిల్లాలో ఇందిరమ్మ కుటుం బ జీవిత బీమా పథకాన్ని ప కడ్బందీగా అమలు చేసి, అ ర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా ప్రయోజనం అందేలా చర్య లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆ దేశించారు. ఈ నెల 20 నుం చి జిల్లా లో ప్రారంభం కాను న్న నమోదు ప్రక్రియను స మర్థవంతంగా నిర్వహించేం దుకు జిల్లా, మండల స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు గురువారం ఒక ప్ర కటనలో తెలిపారు.నమోదు ప్రక్రియలో లబ్ధిదారులకు ఎ దురయ్యే సందేహాలు, అ భ్యంతరాలు, సమస్యల ప రిష్కారానికి జెడ్పీ కార్యాల యంలో ప్రత్యేక గ్రీవెన్స్ కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమస్యలు ఎదురైన అర్హులైన కుటుం బాలు క్రింది నంబర్లను సంప్రదించాలని సూచించారు.

గ్రీవెన్స్ కాల్ సెంటర్ నంబర్లు

ఇ.వెంకటేశ్వర్లు9951935312, శశిధర్ రాజు -- 82470 13660, యోగేష్ -- 94414 85893, అర్హులైన ప్రతి కు టుంబాన్ని పథకంలో నమో దు చేయడంతో పాటు, కు టుంబ వివరాలు,వయస్సు, నామినీ వివరాల సేకరణ, డేటా పరిశీలనను పారద ర్శకంగా నిర్వహించాలని ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని కలె క్టర్ ఆదేశించారు. ఏ ఒక్క అర్హత కుటుంబం ప్రభుత్వ పథకం ప్రయోజనానికి దూ రం కాకుండా ప్రత్యేక




తప్పులకు తావివ్వకుండా ‘ఇందిరమ్మ బీమా’ నమోదు

ఎడిట్ ఆప్షన్ లేనందున అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 19,(ప్రజా జ్యోతి) ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు ప్రక్రియను అత్యం త జాగ్రత్తగా చేపట్టాలని జి ల్లా కలెక్టర్ రాజర్షిషా అధికా రులను ఆదేశించారు. ఇంది రమ్మ కుటుంబ జీవిత భీ మా పథకం అమలుపై గు రువారం బేలా మండల ఎం పిడిఓ కార్యాలయం నుండి జిల్లా, మండల, గ్రామ స్థా యి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, ఈ భీమా పథకం ఆన్‌లైన్‌లో వివరాలు సమ ర్పించిన తర్వాత ఎడిట్ (స వరణ) ఆప్షన్ ఉండదని, డే టా ఎంట్రీ ఆపరేటర్లు ఏమాత్రం తప్పులు జరగకుండా వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. పొరపాట్లు జరిగితే భవిష్యత్తులో లబ్ధిదారులకు బీమా క్లెయిమ్ అందడంలో ఇబ్బందులు తలెత్తుతా యని హెచ్చరించారు.శిబిరాలు ప్రా రంభించే ముందే లాగిన్లతో తప్పనిసరిగా టెస్ట్ రన్ నిర్వ హించి, గ్రామ పంచాయ తీ లు, మండలాల పేర్లు సరిగ్గా కనిపిస్తున్నాయో లేదో సరి చూసుకోవాలని సూచించారు. ఏవైనా సాంకేతిక సమ స్యలు తలెత్తితే తక్షణమే తెలియజేయాలనీ, నెట్‌వర్క్ సమస్య ఉన్న గ్రామాల్లో కా కుండా, తొలుత నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న పం చాయతీల్లో శిబిరాలు ప్రా రంభించి, సోమవారం నాటికి పూర్తిస్థాయిలో నిర్వ హించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. పెద్ద పంచాయతీలు, పట్టణ వార్డుల్లో రద్దీని నివారించేం దుకు రెండు, మూడు చోట్ల శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దరఖా స్తుల ప్రింట్ అవుట్లు, స్కా నింగ్ అవసరం లేదని, ల్యా ప్‌టాప్, డెస్క్‌టాప్ లేదా





మొబైల్ యాప్ ద్వారా వివ రాలు నమోదు చేసి పీడీ ఎఫ్ రూపంలో భద్రపరు చు కోవచ్చని వివరించారు. అ యితే ప్రతి శిబిరంలో ‘క్యాం ప్ లెవల్ రిజిస్టర్’ను పక్కా గా నిర్వహించి, ట్రాన్సాక్షన్ ఐడీ, ఎఫ్ఎస్సీ నంబర్, ల బ్ధిదారు, నామినీ వివరాల తో పాటు లబ్ధిదారు, క్యాంప్ అధికారి, సూపర్‌వైజర్ సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాల ని స్పష్టం చేశారు. కుటుంబానికి ఆధారమై న 18 నుంచి 59 ఏళ్ల వయ సు గల వ్యక్తిని అర్హుడిగా గు ర్తించాలని, వారికి ఇప్పటికే రైతు బీమా లేదా ఇతర ప్ర భుత్వ బీమా పథకాలు ఉ న్నాయో లేదో పక్కాగా నిర్ధా రించుకుని నమోదు చేయా లన్నారు. మీసేవ కేంద్రాలను సైతం వినియోగించుకో వచ్చని, ఈ సేవలకు లబ్ధి దారుల నుంచి ఎలాంటి రు సుము వసూలు చేయకూ డదని తేల్చిచెప్పారు. అర్హు లై ఉండి పెండింగ్ రేషన్ కార్డు కుటుంబాల దరఖా స్తులను పరిష్కరించి అంద జేయాలని, కార్డులు మం జూరు చేయాలని ఆదే శించారు. పీవీటీజీ ఆవాసాల్లో బీమా శిబిరాలతో పాటే ఆధార్, నివాస ధ్రువీకరణ పత్రాల జారీని అనుసంధానం చేయాలని సూచించారు. డే టా ఎంట్రీ కోసం శిక్షణ పొందిన ఆపరేటర్లతో పాటుడి జిటల్ క్రాప్ సర్వే వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని, ప్రభుత్వం పంపిన నమూనా బ్యానర్లు, పోస్టర్లను మాత్రమే ఎలాంటి మార్పులు చేయకుండా ప్రద ర్శించాల ని పేర్కొన్నారు. జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కౌంటర్, కాల్ సెంటర్ నంబర్లపై విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్.రాజేశ్వర్, ఐటీ డీఏ పీవో మంద మకరందు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, బేలా మండల ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపి డిఓ మహేష్ కుమార్, ఏం ఆర్ ఓ ప్రవీణ్ కుమార్ లతో పాటు అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహ శీల్దార్లు, ఎంపిడిఓలు, ఏం పి ఓలు, మండల స్థాయి సూపర్ వైజర్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు అధికా రులు, సూపర్వైజర్లు, పంచా యతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

తుంటి ఎముక చికిత్సలో యశోదలో అత్యాధునిక వైద్య విధానం

- సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ బ్రిజేష్ కిడియూర్

పెద్దపల్లి : తుంటి ఎముక విరుపులకు అత్యాధునిక వైద్య విధానా లతో పెద్ద శస్త్రచికిత్స అవసరం లేకుండానే మెరుగైన చికిత్స అందించవచ్చని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ బ్రిజేష్ కిడియూర్ తెలిపారు. గు రువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో తుంటి ఎముక విరుపుల చికిత్సలో అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతికతను వివరించారు.సాధారణంగా తుంటి ఎముక విరిగినప్పు డు కీలును పూర్తిగా మార్చడం, ఎముకను తిరిగి అతికించడం అనే రెండు మార్గాలు ఉంటాయ ని, అయితే కీలు మార్పిడి శస్త్రచికిత్స పెద్దది కావడం వల్ల రక్తస్రావం ఎక్కువగా జరగడంతో పాటు ఆపరేష న్ తర్వాత ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమస్యలకు పరిష్కారంగా ఎముకలు బలహీనంగా ఉన్నవారికి పీఎఫ్ఎన్ఏ విత్ సిమెంట్ ఆగ్మెంటేషన్ అనే ఆధునిక పద్ధతిని ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విధానంలో చిన్న రంధ్రం ద్వారా ప్రపంచంలోనే అత్యుత్తమమైన జాన్సన్ అండ్ జాన్సన్ టైటానియం రాడ్‌ను అమర్చి, ఎముక బలహీనంగా ఉన్న చోట బోన్ సిమెంట్ నింపడం ద్వారా గట్టి పట్టు వచ్చేలా చేస్తామని వివరించారు. చాలా తక్కువ సమయం లో, ఎలాంటి రిస్క్ లేకుండా పూర్తయ్యే ఈ శస్త్రచికిత్స ద్వారా రోగులు ఆపరేషన్ జరిగిన మరుసటి రోజు నుంచే మంచంపై కూర్చోవ డమే కాకుండా, కాలకృత్యా లు తీర్చుకోవడం వంటి పనులను సులభంగా చేసుకోవచ్చని బ్రిజేష్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధ్యానం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్యతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ ధ్యానం కొనుగోలు ప్రారంభం చేశారు. అనంతరం నగరపాలక సంస్థ పరిదిలోని బొమ్మకల్ ప్రాంతంలో కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి... ధ్యానం తూకం వేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ కొలగాని శ్రీనివాస్ కు రైతులు, రైతు సంఘ నాయకులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ....రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ధ్యానం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. కొనుగోలు కేంద్రం లో రైతులకు అవసరమైన గన్ని బ్యాగులు, టార్పలిన్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. కాంటా వేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా రవాణా చర్యలు తీస్కువేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు తేమ శాతం లేకుండ ధాన్యం ఆరబెట్టాలని... తేమ శాతం లేకుండా ఉంటేనే సరైన ధర వచ్చే అవకాశం ఉందని సూచించారు. రైతులు కూడ నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వాలు కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని పిలుపు నిచ్చారు. రైతులు ధళారుల మాటలు నమ్మి మోసపోకూడదని సూచించారు. ?ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కార్పోరేటర్ మేకల వెంకటేష్, గాదే రూప శ్రీనివాస్, నాయకులు పురుమల్ల శ్రీనివాస్, రాంరెడ్డి, డైరెక్టర్లు బీరం ఆంజనేయులు, సాయిల్ల మహేంధర్, బోనాల లింగయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, మార్కెట్ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం మౌలిక వసతులు కల్పించాలి





యు-డైస్ వివరాల నమోదులో కచ్చితత్వం పాటించాలి: కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ నవంబర్ 19 ప్రజా జ్యోతి జిల్లాలోని ప్రభుత్వ, ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు 100 శాతం మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో యు-డైస్ పోర్టల్‌పై నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌తో కలిసి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి కనీస సదుపాయాలు తప్పని సరిగా ఉండాలన్నారు. ఇందుకోసం పీఎం శ్రీ, సర్వశిక్ష అభియాన్ నిధులను వినియోగించుకోవాలని సూచించారు. యు-డైస్ పోర్టల్‌లో పాఠశాల భవనాలు, గదులు, విద్యార్థుల ప్రవేశాలు, వయసు, ఆధార్, ఆపార్ వివరాలతో పాటు ఉపాధ్యాయుల అర్హతలు, సర్వీసు, పోస్టింగ్ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, ఎంఈవోలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలలను సందర్శించి బోధన, మౌలిక వసతులను పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ఇందిరమ్మ బీమా భరోసా: అధికారులను ఆదేశించిన కలెక్టర్ చిత్రా మిశ్రాళి

కరీంనగర్

కరీంనగర్ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వివరాల సేకరణకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేసింది. అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పథకం అమలుకు చేపట్టాల్సిన చర్యలు, కుటుంబాల వివరాల సేకరణ, క్షేత్రస్థాయి పర్యవేక్షణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రతి గ్రామంలో ప్రత్యేక బృందాలు:

నేటి నుంచే జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కో గ్రామంలో ముగ్గురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, జీపీ ఓ, డేటా ఎంట్రీ ఆపరేటర్ సభ్యులుగా ఉండే ఈ బృందాలు కుటుంబ యజమాని, నామినీ, కుటుంబ సభ్యుల పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.

ఎవరు మిస్ కావద్దు:

పథకం అమలులో వివరాల సేకరణ అత్యంత కీలకమని, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని, ఎవరి సమాచారం కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది బాధ్యతగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా 'తొలిముద్ద' బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంపై శిక్షణ.

జయశంకర్ భూపాలపల్లి

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో 3 నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు చేపట్టిన తొలిముద్ద బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం అమలులో భాగంగా గురువారం భూపాలపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు లో ఉప్మా మిక్స్, కిచిడీ మిక్స్ తయారీ మరియు వంట విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన టీఎస్ ఫుడ్స్ ప్రతినిధి ఎన్. బాబు అంగన్వాడీ సిబ్బందికి శిక్షణ అందించారు. ఉప్మా మిక్స్, కిచిడీ మిక్స్‌లలో ఉండే పోషక విలువలు, చిన్నారుల ఎదుగుదలకు వాటి ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా పిల్లలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అదేవిధంగా ఈ మిక్స్‌లను సరైన పద్ధతిలో ఎలా వండాలి, పిల్లలకు ఎలా అందించాలనే అంశాలపై డెమాన్‌స్ట్రేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి, భూపాలపల్లి సీడీపీఓ రాధిక, భూపాలపల్లి మరియు మహాదేవపూర్ ప్రాజెక్టుల సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పర్యటించిన కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

క్షేత్రస్థాయిలో భవన నిర్మాణాల తనిఖీలు

కరీంనగర్ : కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా నిర్మించిన భవనాలకు అక్యూపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) జారీ చేసే ప్రక్రియలో భాగంగా, గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో విస్తృతంగా పర్యటించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి నగరంలోని అల్కాపురి, సదాశివపల్లి, కట్టరాంపూర్, మంకమ్మతోట తదితర ప్రాంతాల్లో నిర్మాణం పూర్తయిన పలు భవనాలను కమిషనర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు.నగరంలో అక్యూపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న భవన యజమానులు

కస్తూరిబా గురుకులంలో ఉద్యోగినికి వేధింపులు!

ఎస్ఓ తీరుపై వాచ్ ఉమెన్ తీవ్ర ఆరోపణలు

20 ఏళ్ల సేవకు వేధింపులేనా.. న్యాయం చేయాలని వేడుకోలు



ఆసిఫాబాద్ నవంబర్ 19 ప్రజా జ్యోతి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఉద్యోగినికి వేధింపులు ఎదురవుతున్నాయనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పాఠశాలలో వాచ్ ఉమెన్‌గా పనిచేస్తున్న రాజేశ్వరి, ఎస్ఓ అరుణ తనను విధుల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బలవంతంగా బాత్రూమ్‌లు, బోల్లు శుభ్రం చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత 20 ఏళ్లుగా ఇదే గురుకులంలో వాచ్ ఉమెన్‌గా విధులు నిర్వహిస్తున్నానని, ఇన్నేళ్లలో ఎప్పుడూ ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని రాజేశ్వరి తెలిపారు. ఎస్ఓ అరుణ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తనకు వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. తనకు కేటాయించిన విధులను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, వ్యక్తిగత పనులు చేయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.

ఉన్నతాధికారులు స్పందించాలి

ఈ వ్యవహారంపై సంబంధిత విద్యాశాఖ, గురుకుల ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని రాజేశ్వరి కోరారు. 20 ఏళ్లుగా సేవలందిస్తున్న తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

పశుగ్రాసం సాగుకు రూ.14 వేల ఆర్థిక సాయం

రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: పశువైద్యాధికారి శరణ్య



ఆసిఫాబాద్ నవంబర్ 19 ప్రజా జ్యోతి ఎల్‌నినో ప్రభావంతో రానున్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పశుగ్రాసం సాగు చేసే రైతులకు ప్రభుత్వం రూ.14 వేల ఆర్థిక సాయం అందించేందుకు సిద్ధంగా ఉందని వాంకిడి పశువైద్యాధికారి డాక్టర్ శరణ్య తెలిపారు. పథకంలో భాగంగా రైతులు తమ పట్టా భూముల్లో పశుగ్రాసాన్ని సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం అర్హులైన రైతులకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకం అందించనుందని వివరించారు. ఈ పథకం ద్వారా పశువులకు అవసరమైన పచ్చిమేతను ముందుగానే అందుబాటులో ఉంచుకోవడంతో పాటు కరువు సమయంలో పశుగ్రాస కొరతను అధిగమించవచ్చని తెలిపారు. ఆసక్తి గల రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డుతో సంబంధిత కార్యక్రమాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని పశుగ్రాసం సాగుపై దృష్టి సారించాలని డాక్టర్ శరణ్య కోరారు.